నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
గురువారం | అక్టోబర్ 10, 2024 | www.navatelangana.com

వరిచేలను పరిశీలించిన ఏడీఏ



నవతెలంగాణ -అడవిదేవులపల్లి

మండలంలోని జీలకరకుంట తండాలో వరి చేలను వ్యవసాయ సహాయ సంచాలకులు బి.దేవ్ సింగ్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో ఆకుచుట్టు పురుగు ఉధృతి అధికంగా ఉందన్నారు. దాని నివారణకు ఇండాక్సార్బ్ 200 మి.గ్రా ఒక ఎకరానికి లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 200మి.గ్రా ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏఈఓలు మహేష్ నాయక్, రావుల నరేష్, రైతులు ఉన్నారు.



త్యాగాలకు మారుపేరు కమ్యూనిజం

- పేదల కోసం పోరాడేది కేవలం కమ్యూనిస్టులే
- ధీప్లా నాయక్ సంతాప సభలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

త్యాగాలకు మారుపేరుగా కమ్యూనిజం నిలిచిందని, పేద ప్రజల కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఐలాపురం గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బనావత్ దీప్లా నాయక్ సంతాప సభ నిర్వహించారు. దీప్లా నాయక్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దీప్లా నాయక్ ఐలాపురం గ్రామంలో పేద ప్రజలకు హక్కుల కోసం పోరాడారన్నారు. గత పాలకులు అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో ఉన్న గిరిజనులందర్నీ సమీకరించి వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అలాంటి అమరవీరుల ఆశయ సాధన కోసం నేటితరం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్,జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి. సీనియర్ నాయకులు పగిడోజు రామ్మూర్తి, బధ్యానాయక్, హనుమా నాయక్, సీపీఐ రాష్ట్ర నాయకులు దత్తు నాయక్,ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వేణుధర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి ,నాగేశ్వరరావు, శాఖ కార్యదర్శి కృష్ణ సహాయ కార్యదర్శి శ్రీను, రఘు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

- వ్యవసాయ శాస్త్రవేత్త చిన్నినాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



వరిలో గోదుమరంగు దోమ నివారణకు రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్త చిన్నినాయక్ అన్నారు. బుధవారం మండలంలోని జప్తివీరప్పగూడెం గ్రామంలో రైతులు సాగు చేసిన వరిపంటను పరిశీలించారు. వరిలో గోధుమరంగు దోమను గుర్తించడం జరిగిందని అన్నారు. రైతులు ఎప్పటికప్పుడు వరి దుబ్బ మొదళ్ల వరకు పరిశీలించి దోమ కనిపించినట్టయితే వెంటనే పొలంలో నీరు ఆరబెట్టి, వరి దుబ్బలు మొదలు వరకు తడిచే లాగా పెక్సలాన్ 94ఎంఎల్ ఎకరానికి లేదా పైమెట్రోజిన్ 120 గ్రాములు ఎకరానికి లేదా థయా మిథాక్సమ్ 100 గ్రాములు ఎకరానికి వారం రోజుల వ్యవధిలో పిచికారి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో సైదానాయక్, ఏఈవోలు షఫి, రమేష్, శ్రీనివాస్‌రావు, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

పూల పరిమళం.. ఆరోగ్యదాయకం

- బతుకమ్మ లో దాగి ఉన్న శాస్త్రీయత
- ఆరోగ్యంతో పాటు.. పర్యావరణాన్ని పరిరక్షిస్తాయి
- నేడు సద్దుల బతుకమ్మ
- బతుకమ్మ పై ప్రత్యేక కథనం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రకృతి ప్రసాదించిన బతుకమ్మ పండగలో చిన్నారులు, యువతులు, మహిళలు భాగస్వాములవుతారు. తొమ్మిది రోజులు ఆడిపాడుతూ బతుకమ్మ చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. ఈ క్రమంలో పూల నుంచి వెలువడే సువాసనలు, వాటి స్పర్శ మహిళల ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని ఆయుర్వేద వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఉత్సవంలో ఆహ్లాదంతో పాటు ఆరోగ్యం దాగి ఉందని శాస్త్రీయంగా రుజువైన నేపథ్యంలో నేడు సద్దుల బతుకమ్మ సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం.

బతుకమ్మ పూలు ఇవే..

ఈ సీజన్లో బంతి, చామంతి, తామర, అల్లి, గడ్డిపువ్వు, వామపువ్వు, కట్ల, టేకు, స్వస్తికం, సీతజ డలు, మందార, తంగేడు, బీర, కాకర, గునుగు, గుమ్మడి, దోస, తదితర పూలు వికసిస్తాయి. ఈ నవరాత్రులు బతుకమ్మ ఆడే క్రమంలో వారికి తెలియకుండానే కొన్ని రుగ్మతలు వాటంతట అవే తగ్గిపోతాయి. వర్షాకా లంలో వాగులో, నదిలో కొత్త నీరు చేరుతుంది. సామూహికంగా బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేయడంతో హానికారక క్రిమికీటకాలు నశిస్తాయి. కొన్ని పూలు నీటిని శు ద్ధి చేసి జలజీవులను బతికిస్తాయి. నైవేద్యాన్ని సమర్పించడంతో నీటిలోని జీవులకు అవి ఆహారంగా అవుతాయి.

ఏకాగ్రత పెరిగి.. ఒత్తిడి దూరం..

బతుకమ్మలో వాడే పూలు మహిళల ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా పర్యావరణాన్ని పరిరక్షిస్తాయి. ఆ



పూలలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఆయుర్వేద వైద్యం తయారీలో వాటిని వాడతారు. మహిళలు బతుకమ్మల చుట్టూ ఆడే సందర్భంలో పూలనుంచి వచ్చే సువాసన, వాటి తాకిడితో జ్ఞానేంద్రియాలు ఉత్తేజితమవుతాయి. పూలను చూడటంతో కంటి చూపు బాగు పడుతుంది. ఏకాగ్రత పెరుగుతుంది. మానసిక ఒత్తిడి తగ్గుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

బంతిపూలు

బంతిపూల సుగంధ వాసన జలుబు నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది. కడుపులోని నులి పురుగుల వ్యాధి నివారణకు వాడతారు. ఈ పూల తైలం రక్తస్రావం తగ్గడానికి, కేశాలు పెరగడానికి ఔషధంగా ఆయుర్వేద ఉపయోగిస్తారు.

గునుగు

వైద్యంలో పువ్వులను అతిసార, క్షయ వ్యాధుల నివారణకు ఔషదంగా వాడతారు. ఈ పూల పొడి పెద్ద పేగులోని బద్దె పురుగు లను తొలగించడానికి, కంటి సంబంధ రోగ నివారణకు ఉపయోగిస్తారు. మధుమేహం, నోటి పుండ్లు, ముక్కులో రక్తస్రావం తగ్గడానికి ఉపయోగిస్తారు. రక్తపోటును అదుపులో పెడు తుందని నిపుణులు పేర్కొంటున్నారు..

తంగేడు

దీని ఆకులు, పువ్వుల చూర్ణాన్ని కామెర్లు, తామర లాంటి చర్మ వ్యాధుల నివారణకు ఉపయోగిస్తారు. చెక్కను ఉదరకోశ వ్యాధులకు మందుగా, కళ్లకలక నుంచి ఉపశ మనం పొందడా ఉపయోగిస్తారు.

చామంతి

చామంతి పూలతో చర్మ సమస్యలు దూర మవుతాయి. జ్వరం, కీళ్ల నొప్పులు తగ్గడానికి దోహదం. చేస్తాయి. నిద్రలేమి, ఒత్తిడిని తగ్గిస్తాయి.

కాకర పూలు

కాకరకాయ, వాటి పూలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు దివ్యౌషధంగా పని చేయడమే కాకుండా వారి మానసిక స్థితిని ఉత్సాహంగా ఉంచుతుంది. యాంటిబయాటిక్స్ మందుల తయారీలో కాకర పూల తైలాన్ని ఉప యోగిస్తుంటారు. జీర్ణ వ్యవ స్థను మెరుగుపరుస్తుంది.

గడ్డిపువ్వు

గడ్డి పువ్వును ఆయుర్వేద వైద్యంలో యాంటిబయాటిక్‌గా వాడతారు. రక్తస్రావాన్ని నియంత్రించేందుకు ఇప్పటికీ మారుమూల గ్రామాల్లో, తండాల్లో, పల్లెల్లో ఈ పూలరసాన్ని ఉపయోగిస్తున్నారు.

గుమ్మడి

శరీర తుల్యం ఉష్ణోగ్రత సమతుల్యంగా ఉంచేందుకు ఈ పూలను ఆయుర్వేద వైద్యంలో వాడతారు. గుమ్మడి పువ్వు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఈ పూలలో ఎ-విటమిన్ అధి కంగా ఉండటంతో కంటి సంబంధిత రోగాలకు ఔషధంగా ఉపయోగిస్తారు. దగ్గు, జలుబు, వైరల్ జ్వరం తగ్గేందుకు వీటి పూలను మందుగా వాడతారు.



నూతన దుకాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పన్నాలగూడెం, తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన కేబీఆర్ శారీ సెంటర్, శ్రీ ధనలక్ష్మి మెడికల్ జనరల్ స్టోర్‌ను బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చెవుగొని రజిత శ్రీనివాస్‌గౌడ్, ఆయా దుకాణాల యజమానులు కందాల ఝాన్సీ చంద్రారెడ్డి, చేవుగొని ఉదయ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దుర్గామాత దీవెనలు ప్రజలందరిపై ఉండాలి : ఎమ్మెల్యే

దుర్గామాత దీవెనలు ప్రజలందరిపై ఉండాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకాంక్షించారు. బుధవారం పట్టణంలోని రెండో వార్డులో ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ధనలక్ష్మి మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన అయిటి పాముల ధనలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మాజీ ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న, మాజీ సర్పంచ్ కొమ్ము వెంకటేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో మాజీ ఎంపీటీసీ గోనె నరసింహరావు, నాయకులు మోర్సు నరసింహ, జిల్లా దాకయ్య, జిల్లా సంపత్, ఆలకుంట్ల యాదగిరి, గాదె రాజు, జిల్లా సంజయ్, తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని 13 వ వార్డు కి చెందిన గోలి అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్. ఈ కార్యక్రమంలో క చీమల వీరేశం, టేకుల అంజిరెడ్డి , మారగోని యాదయ్య , మాజీ ఉపసర్పంచ్ ఏనుగు మాధవి సుధాక రెడ్డి ,మాజీ వార్డ్ సభ్యులు ఏనుగు పద్మా రెడ్డి, కాటం సత్తయ్య, కచుకొముల శ్రీనివాస్, అరూరి నరసింహ, నాతి బిక్షమయ్య, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

నవతెలంగాణ-చిట్యాల

పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారు తెలుపు రంగు వస్త్రంలో సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు వాసుదేవ శర్మ చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు. వివిధ పాఠశాలలకు చెందిన బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. పట్టణానికి చెందిన దాతలు డి.వి రావు, గంజి వెంకటేశంల సహకారంతో ప్రదర్శనలు ఇచ్చిన కళాకారులకు ప్రోత్సాహకరంగా బహుమతులను చైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, వరకాంతం నర్సిరెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, సహాయ అర్చకులు గోవింద్ మిశ్రా, శుభమ్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

7 లక్షలా50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రాక

నవతెలంగాణ- ప్రాంత్రీయ ప్రతినిధి నల్లగొండ

ఈ వానా కాలంలో జిల్లాలో 7 లక్షలా50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రానుందని అంచన వేసినట్టు అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాలబావి వద్ద ఏర్పాటు చేసిన రాష్ట్రంలోనే మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్. రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందుకు గాను 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, రైతులు నాణ్యత ప్రమాణాలకు తగ్గకుండా ధాన్యాన్ని తీసుకురావాలని, తేమ 17శాతం మించకుండా చూడాలన్నారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా నియంత్రించడంలో భాగంగా వాడపల్లి, నాగార్జునసాగర్‌లో చెక్ పోస్టు ఏర్పాటు చేశామని, సన్నధాన్యం, దొడ్డు ధాన్యానికి వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైతులు ధాన్యం అమ్మిన డబ్బులు వెంటనే పొందేందుకు కొనుగోలు కేంద్రం వద్దనే పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీ తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమానికి సింగిల్ విండో అధ్యక్షులు నాగరత్నం రాజు అధ్యక్షత వహించగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్ , తిప్పర్తి, నల్గొండ మాజీ జెడ్పీటీసీలు రామిరెడ్డి ,లక్ష్మయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వట్టిమర్తి ప్రీమియర్ లీగ్ ప్రారంభం

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని వట్టిమర్తి ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వట్టిమర్తి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. విశ్రాంత ఉపాధ్యాయులు కే రాఫెల్ పోటీలను ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్.ధర్మ మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఆనందంతో పాటు ఐక్యమత్యానికి దోహదం చేస్తాయన్నారు . గ్రామ మాజీ సర్పంచ్ నర్రా మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థులు క్రికెట్ పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో బుర్రి రవీందర్ రెడ్డి, సాగర్ల నరేష్, మేడి కృష్ణయ్య, రాచకొండ శ్యాంసుందర్, చింతపల్లి కృష్ణయ్య, బూరుగు శ్రీనివాస్, నర్రా లవేందర్ రెడ్డి, బూరుగు రమేష్, నిర్వాహకులు నర్రా కిషోర్ రెడ్డి, బురుగు శ్రీనివాస్ లెంకల భాస్కర్ రెడ్డి, బూరుగు సైదులు, చింతపల్లి వెంకన్న నర్రా బిక్షం రెడ్డి మేడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు..

కాన్సీరాం జీవితం ఆదర్శనీయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాన్సీరాం జీవితం ఆదర్శనీయమని ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ జడి రాజు అన్నారు. కాన్సీరాం 18వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ కెవిపిఎస్ జిల్లా నాయకులు రెమడాల పరశురాములు, ఎలక్ట్రిసిటీ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మారం శ్రీనివాస్ , పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు రాపోలు పరమేష్ ,ఎం సీపీఐ యూ రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, ఎరుకల హక్కుల పోరాట సంఘం నాయకులు వజ్జగిరి అంజయ్య, విశ్వకర్మ సంఘం నాయకులు ఈశ్వరయ్య, యాదవ సంఘం నాయకులు మురళి యాదవ్ ,గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సైదులు, దైద రవి పాల్గొన్నారు.

మేకల బిక్షం మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-చిట్యాల



సీపీఐ(ఎం) నాయకులు, అమరజీవి మేకల లింగయ్య కుమారుడు మేకల బిక్షం అకాల మృతి పట్ల ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య తీవ్ర సంతాపం తెలిపారు. పట్టణానికి చెందిన మేకల బిక్షం (66) అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మరణించారు. బిక్షం భౌతికకాయాన్ని వారు సందర్శించి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు బిక్షం కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు.ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారని ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు నర్సింహా, ఐతరాజు యాదయ్య, బొడ్డు బాబురావు,మేకల సురేష్, మహేష్ , నరేష్,సిలివేరు లింగస్వామి, జిట్ట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను రక్షించే వారే పోలీసులు

- రాష్ట్రంలోనే 12వ బెటాలియన్‌కు మంచి పేరు
- రూ.25 కోట్లతో పర్యటకశాఖ ద్వారా హరిత హోటల్
- రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ

పోలీసులు 24 గంటలు ప్రజలను కాపాడే వారని ,అలాంటి పోలీసు ఉద్యోగులకు, పోలీస్ శాఖకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం అన్నేపర్తి వద్ద ఉన్న 12వ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లో నిర్వహించిన ఇంటర్ కాయి గేమ్స్ స్పోర్ట్స్ మీట్స్ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే 12వ బెటాలియన్‌కు మంచి పేరు ఉందని తెలిపారు. 12వ బెటాలియన్‌లో సీసీ రహదారుల నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు.12వ బెటాలియన్ లోని పోలీసులకు సంబంధించి పెండింగ్లో ఉన్న డీఏ, సరెండర్ వంటివి మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. 12వ బెటాలియన్ కు సమీపంలో ఉన్న దేవాదాయ శాఖకు చెందిన 3 ఎకరాల స్థలంలో రూ.25 కోట్లతో పర్యటకశాఖ ద్వారా హరిత హోటల్‌ను నిర్మించనున్నామని తెలిపారు. మూడు రోజులుగా బెటాలియన్‌లో నిర్వహించిన కబడ్డీ, క్రికెట్ ,వాలీబాల్ అథ్లెటిక్ పోటీల్లో గెలుపొందిన వారికి మంత్రి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో 12వ బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి ,మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య,12 వ బెటాలియన్ పోలీస్ అధికారులు, డీఎస్పీ శివరామిరెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉష య్య, వడ్డే భూపాల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగంలో రాష్ట్రాన్ని ముందుంచేందుకు ప్రభుత్వం కృషి

గచ్చిబౌలిలో స్పోర్ట్ యూనివర్సిటీ ఏర్పాటు : మంత్రి

నల్లగొండ కలెక్టరేట్ : క్రీడా రంగంలో తెలంగాణను దేశంలోనే ముందుంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఖేలో ఇండియా వుమెన్ ఖో ఖో తెలంగాణ రాష్ట్ర సెలక్షన్ ట్రయల్స్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జాతీయస్థాయి సెలక్షన్స్ కు నిర్వహిస్తున్న ట్రయల్స్ లో క్రీడాకారులందరూ రాణించాలని కోరారు. రాష్ట్రాన్ని దేశంలోనే క్రీడా రంగంలో ముందుంచేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగా గచ్చిబౌలిలో స్పోర్ట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి భవిష్యత్ ఒలంపిక్స్‌లో రాష్ట్రం ముందుండే విధంగా చూస్తున్నదని చెప్పారు.ఆటో డ్రైవర్ కుమారుడైన టాప్ బౌలర్ సిరాజ్‌కు ప్రభుత్వం తరఫున గ్రూప్ వన్ ఉద్యోగంతో పాటు, 500 గజాల స్థలాన్ని, అన్ని రకాల సౌకర్యాలు కల్పించిందని అన్నారు. ఉమెన్ ఖో ఖో క్రీడాకారులకు ప్రతీక్ ఫౌండేషన్ తరఫున ట్రాక్ సూట్ కొనుగోలు కోసం రెండు లక్షల రూపాయల ఇస్తున్నట్లు ప్రకటించారు. మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఖేలో ఇండియా ఉమెన్ ఖో ఖో జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్డీఓ శ్రీదేవి, డీఎస్పీ శివరామిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై లైంగికదాడులను అరికట్టడంలో విఫలం

నవతెలంగాణ-చిట్యాల



మహిళలపై రోజు రోజుకు పెరుగుతున్న లైంగికదాడులు, హత్యలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పట్టణకేంద్రంలో నిర్వహించిన ఐద్వా మండల మహాసభలో ఆమె మాట్లాడారు. మహిళలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన పాలకులు కనీసం పౌష్టికాహారం అందించక పోవడం వల్ల రక్తహీనత లోపించి, అనేక అంటువ్యాధుల బారిన పడి చనిపోతున్నారని విమర్శించారు.ఎన్ని కొత్త చట్టాలు వచ్చినా మహిళలు పని చేసే చోట రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళలు ఐక్యంగా ఉన్నప్పుడే వారి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మేడి సుగుణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పార్వతమ్మ, కొంపల్లి శ్రీ వేణి, అరుణ, గీత, క్రిష్ణ వేణి, శ్రీ దేవీ, లక్ష్మి, యాదమ్మ అలివేలు, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

ఉడుతల పెద్దులు మృతి బాధాకరం

మాజీ జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన ఉడుతల పెద్దులు మృతి చెందడం బాధాకరమని మాజీ జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన కొండూరు గ్రామానికి వెళ్లి పెద్దులు మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాల్వాయి అనిల్ రెడ్డి, విజయరామారావు, దామెర భీమనపల్లి మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు,లెంకలపల్లి మాజీ సర్పంచ్ పాక నగేష్, ఎరగండ్లపల్లి మాజీ సర్పంచ్ మాడెం శాంతమ్మ వెంకటయ్య,కొండూరు మాజీ సర్పంచ్ కుంభం నర్సమ్మ మాధవరెడ్డి,రాజాపేట తండా మాజీ సర్పంచ్ సక్కుబాయి బిచ్చునాయక్,ఎడ్ల మల్లేష్,బేత వెంకటేష్, ఆంజనేయులు,పందుల పాండు గౌడ్ పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో వివిధ ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కాళికామాత దేవాలయ వ్యవస్థాపక చైర్మెన్ బ్రహ్మదేవర రవిశంకర్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో కనకదుర్గ దేవాలయం, సాయిబాబా దేవాలయం, స్టేడియం, పెట్రోల్ బంకు లకు వెళ్లే దారులలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు.

అవంతిపురంలో పిడుగుపాటు

- తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని అవంతిపురం గ్రామంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పేరెల్లి చంద్రమ్మ భర్త మహంకాళి ఇంటి పెరటిలో ఉన్న రెండు కొబ్బరి చెట్ల పైన పిడుగు పడింది. పిడుగు పడటంతో కొబ్బరి చెట్లు కాలిపోయాయి. అయితే ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ, నష్టం సంభవించలేదు.

ఐద్వా జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులుగా వెంకటచంద్ర, జ్యోతి





నవ తెలంగాణ-సూర్యాపేట

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా తంగెళ్ల వెంకట చంద్ర (హుజూర్ నగర్) మద్దెల జ్యోతి (సూర్యాపేట) తో పాటు మరో 10 మందిఆఫీస్ బేరర్స్ గా, 20 మందితో జిల్లా కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడారు. జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

మటన్ షాప్ యజమానికి జరిమానా

- నవతెలంగాణ కథనానికి స్పందించిన అధికారులు



నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజల ప్రాణాలతో చెలగాటం శీర్షికతో నవతెలంగాణ పత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించిన మున్సిపల్ అధికారులు మాంసపు దుకాణదారునిపై బుధవారం రూ.2 వేలు ఫైన్ వేసి హెచ్చరించారు. మాంసపు దుకాణంలో వేలాడుతున్న దట్టాన్ని వీధి కుక్క తినడం వార్త పట్టణంలో పెద్ద దుమారం లేపింది. మున్సిపల్ ఎస్సై యాదగిరి మాట్లాడుతూ దుకాణదారుడుకి రూ.2 వేలు ఫైన్ వేసినట్లు తెలిపారు. మాంసపు రేట్ల వివరాల గురించి మేకలు గొర్రెల మాంసము రేట్లలో తేడాల గురించి ప్రశ్నించగా మాటను దాటవేశారు. ఏది ఏమైనా పట్టణ ప్రజలకు నాణ్యమైన మాంసపు క్రయవిక్రయాలు జరపాలని, అధికారులు పరీక్షించిన అనంతరం మాత్రమే నాణ్యమైన మాంసాన్ని అమ్మాలి అని, మేక గొర్రెల వారీగా మాంసపు పట్టిక రేట్లను పొందుపరచాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

మునగాలలో యథేచ్ఛగా చోరీలు

- ఇవి అవి అని తేడా లేకుండా చోరీలకు పాల్పడుతున్న దొంగలు
- తీవ్ర భయాందోళనలో ప్రజలు

నవతెలంగాణ-మునగాల

మండలంలో గత కొంతకాలంగా దొంగలు రెచ్చిపోయి యథేచ్ఛగా చోరీలకు పాల్పడుతున్నారు. దొంగల భయంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇంటి దొంగతనాలతో పాటు విద్యుత్ ట్రాన్సు ఫార్మర్లు, ట్రాక్టర్ బ్యాటరీలు, స్టార్టర్లు, వ్యవసాయ మోటార్లు, గేదెలు, మేకలు, గొర్రె పొట్టేలు, ట్రాక్టర్ ట్రాలీలు, నాగలి సెట్లను అపహరించుకు పోందుతున్నారు. ముఖ్యంగా వందల సంఖ్యలో రైతుల వ్యవసాయ పెంపుసెట్లు స్టాటర్లు అపహరణకు గురైయ్యాయి. వ్యవసాయ సీజన్‌లో దుక్కిదున్నిన ట్రాక్టర్లను పొలాలు వద్ద వుంచితే బ్యాటరీలు మాయం అవుతున్నాయని రైతులు వాపోతున్నారు. వేసవికాలంలో విద్యుత్ ట్రాన్సుపార్మర్లకు కూడా రక్షణ లేకుండా పోయింది. గత వేసంగి సీజన్‌లో ఆర్ 9 ఎత్తి పోతల పథకం ట్రాన్సు పార్మర్లే చోరీకి గురవ్వటంతో రైతులు తిప్పలు పడ్డారు. ఏడాది క్రితం మండల కేంద్రానికి చెందిన దేవరం వెంకటరెడ్డి వ్యవసాయ మోటారు ఎన్నెస్పీ కెనాల్లో వుండగా ఎత్తుకు పోయారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినా ఇంత వరకు నేరస్తులు ఆచూకి దొరక లేదు.



మండల కేంద్రానికి చెందిన సిరికొండ నర్సింహ ఇంట్లో వారం రోజుల క్రితం పట్ట పగలే రూ.50వేలు అ పహరించుకు పోయారు. పోలీసులకు పిర్యాదు చేస్తే కింది స్థాయి సిబ్బంది నీకు ఇంత డబ్బు ఎక్కడిదని యక్ష ప్రశ్నలు వేసి వెళ్ళగొట్టినట్లు బాధితుడు తెలిపారు. జంగిలి వెంకన్న మేక పోతును రెండు రోజుల క్రితం రాత్రి పట్టుకు వెళు తుండగా అది పారిపోయి ఇంటికి తిరిగి వచ్చినట్లు తెల్సింది. ఈ నెల 4న రాత్రి మండలంలోని కృష్ణనగర్‌లో 10, బారాత్ గూడెంలో 3ట్రాక్టర్ల బ్యాటరీలు చోరి అయ్యాయి. అంతే కాదు గ్రామాల్లో పురవీధుల వెంట తిరిగే సుమారు 15 గోవులను అపహరించుకు పోయినట్లు యజమానులు తెలుపుతున్నారు. అయితే మండల కేంద్రానికి చెందిన వారే ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. వీరు గత కొంత కాలంగా మండలంతో పాటు ఇతర మండలాల్లో కూడా విచ్చలవిడిగా దొంగతనాలు చేస్తున్నట్లు ఆరోపణలు వున్నాయి. వీరిపైన జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు కూడా నమోదైయ్యాయి. అయితే మునగాల స్టేషన్ పరధిలో మాత్రం వీరి పైన కేసులు నమోదు కాకపోవటం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చోరీలకు పాల్పడుతున్న వారిని పట్టుకోవటంలో స్దానిక పోలీసులు విఫలం అవుతున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. చోరీలకు పాల్పడుతున్న వారిపైన కేసులు చేయకుండా అధికార పార్టీకి చెందిన నాయకులు అడ్డుపడు తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో జరిగే చోరీలో పై పోలీసులు దృష్టి సారించి నేరస్తులపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు.

నేరస్తులను పట్టుకుంటాం: ఎస్ఐ

చోరీలకు పాల్పడే వారిని త్వరలోనే పట్టుకుంటామని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కృష్ణ నగర్ బరాఖత్ గూడెంలో ట్రాక్టర్ బ్యాటరీలు దొంగిలించింది స్థానికేతరులేనని చెప్పారు. మండల కేంద్రంలో 50వేల చోరి చేసింది కూడా బయట వ్యక్తులేనని తెలిపారు. లోకల్ వాళ్ళు గొర్రెలు ఇతర చిల్లర దొంగతనాలుతో ఎమైనా సంబందం వుందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

మంగయ్య మృతి పార్టీకి తీరని లోటు



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చెరుకుపల్లి మంగయ్య మృతి పార్టీకి తీరని లోటు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు పిల్లలమర్రి గ్రామానికి చెందిన చెరుకుపల్లి మంగయ్య(78) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహంపై ఎర్ర జెండా కప్పి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ పిల్లలమర్రి గ్రామంలో నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాలలో చెరుకుపల్లి మంగయ్య పాల్గొన్నారని అన్నారు. అనేక ఇబ్బందులు వచ్చినప్పటికీ వాటికి భయపడకుండా ధైర్యంగా నిలబడి అనేక కష్టాలను ఎదుర్కొన్నారని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా కడదాకా సిపిఎం పార్టీలో కొనసాగాలని ఆయన సేవలను కొనియాడారు. గ్రామంలో జరిగిన అనేక వ్యవసాయ కార్మిక పోరాటాలలో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. పార్టీ నిర్వహించినసభలకు, సమావేశాలకు రెగ్యులర్‌గా హాజరవుతూ పార్టీ పట్ల ఆచంచలమైన విశ్వాసం కలిగిన నాయకుడిగా చెరుకుపల్లి మంగయ్య పని చేశారనిఆయనకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నుండి విప్లవ జోహార్లు అర్పిస్తున్నామన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులుగా పనిచేస్తూ గ్రామంలో అనేక కూలీ పోరాటాలు చేశారని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పిల్లలమర్రి గ్రామంలో నిర్వహించిన భూ పోరాటంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. పేదలందరికీ ఇండ్లు ఇళ్లస్థలాలు ఇవ్వాలని జరిగిన పోరాటంలో గ్రామంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత కంకన బదులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సీపీఐ(ఎం) త్రీ టౌన్ కార్యదర్శి మేకన బోయిన శేఖర్, జిల్లా కమిటీ సభ్యురాలు మేకన బోయిన సైదమ్మ, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులుచెరుకు సత్యం, పిల్లలమర్రిగ్రామ పార్టీ నాయకులు తీగల లింగయ్య, చింతలచెరువు పద్మ, తీగల ఎల్లమ్మ మంగయ్య పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పారదర్శకంగా సాగాలి



- అడిషనల్ కలెక్టర్ లత

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ లత అధికారులకు సూచించారు. బుధవారం తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే డేటా ఎంట్రీ ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో భాగంగా ప్లాట్లు,మరియు బిల్డింగులను పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని, దరఖాస్తుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ఆర్ఎస్ లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్వే నెంబర్లు, ప్లాట్ అప్లికేషన్ల సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అధికారులకు సూచించారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ కమిషనర్ మామిడి బుచ్చిబాబు, తహసిల్దార్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎంలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడం పట్ల బుధవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు బుధవారం హైదరాబాదులోనీ సీఎం క్యాంప్ కార్యాలయంలో రేవంత్‌రెడ్డిని, భట్టి విక్రమార్కలను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

సూర్యాపేట జిల్లా లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్స్టిట్యూషన్ డెలివరీస్ చేయాలని అవసరమైన మందులను జాబితాను తయారుచేసి రిజిస్ట్రేషన్ నందు పొందుపర్చాలని పీహెచ్‌సీలో నిర్వహించు వివిధ రకాల రికార్డులను తనిఖీ చేసి హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అవసరమైన చికిత్సలను అందించాలని తెలిపారు. సాదారణ కాన్పులను ప్రోత్సాహించి అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బంది ఎప్పుడూ ప్రజలతో మమేకమై ఉండాలని అన్నారు. ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలని లేనిచో శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రతను తాగునీటి వసతి గూర్చి అడిగి తెలుసుకొని సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా స్టాటిస్టిక్స్ ఆఫ్ సార్ వీరయ్య పాల్గొన్నారు.

డాక్టర్ కొండ విజయ్ కుమార్‌కి సన్మానం

నవతెలంగాణ-కోదాడటౌన్



తెలంగాణ సాయుధ పోరాటంలో నల్గొండ కవుల పాత్ర అనే అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ పట్టా పొందిన కొండ విజయ్ కుమార్‌కి కోదాడ పట్టణంలో మైత్రీ కంప్యూటర్ నందు నేస్తం సామాజిక వేదిక మరియు మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి న్యాయవాదుల వేదిక కన్వీనర్ ఉయ్యాల నర్సయ్య, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంజన్న గౌడ్ మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలంలోని నారాయణ పురంకు చెందిన కొండ విజయ్ కెఆర్ఆర్ కాలేజీ, ఓయూలలో ఉన్నత చదువులు కొనసాగించి అతను మాజీ విద్యార్థి నాయకుడు(ఎస్ఎఫ్ఐ), ప్రస్తుతం రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో గ్రూప్-2 ఉద్యోగిగా ఉన్నారు. ఎంఏ ఎకనామిక్స్, ఎంఏ తెలుగు, బిఎడ్ చేసి, ప్రొ.తూర్పు మల్లారెడ్డి మార్గదర్శనంలో పీహెచ్‌డీ చేసి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండ వెంకటేశ్వర్లు సోమపొంగు గణేష్ మోలుగురి నాగరాజు గడ్డం లింగయ్య గుండు విజయ రామారావు మండవ మదు చిన్న కిరణ్ వెంకటేశ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు సీపీఐ(ఎం) మండల సమావేశం

నవతెలంగాణ-చిలుకూరు

నేడు జరిగే సీపీఐ(ఎం) మండల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జే నరసింహారావు అన్నారు. బుధవారం మండలంలోని కొండాపురం గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ నేడు జరిగే మండల కమిటీ సమావేశానికి జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జునరెడ్డి హాజరు కానున్నారు. మండల కార్యదర్శి ఎన్నిక జరుగుతున్నందున సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి నాగాటి రాములు, కొండాపురం మాజీ ఉపసర్పంచ్ యాదాల వీరస్వామి, భాష్యం వీర మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు ప్రకటించడం జరిగిందని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త రైతు సోదరులకు వ్యాపారస్తులకు గుమస్తాలకు దడువాయిలకు, కార్మికులకు నేడు (గురువారం) రోజున దుర్గాష్టమి (సద్దుల బతుకమ్మ), 11న మహర్నవమి, 12న దసరా పండుగ సందర్భంగా, 13న ఆదివారం వారాంతపు సెలవని వరుసగా ఈ నాలుగు రోజులు మార్కెట్ యార్డుకు సెలవులు ప్రకటించడం జరిగిందని, ఈ సెలవు దినాలలో మార్కెట్ యార్డ్ గేటు తీయబడదన్నారు. ఇట్టి సెలవు రోజులలో రైతు సోదరులు మార్కెట్ యార్డుకు ఎలాంటి సరుకులు తీసుకురాకుండా చూసుకునే బాధ్యత ప్రతి కమిషన్ దారుని పైన ఉన్నదన్నారు. ఒకవేళ సరుకులు తెచ్చినచో అట్టి రైతుకు సరుకులకు ఆ యొక్క కమిషన్ దారుడే బాధ్యత వహించవలసి ఉంటుందని కావున గమనించగలరన్నారు.

'మండలానికి హైడ్రా తీసుకురావాలి'

నవతెలంగాణ-మఠంపల్లి

మఠంపల్లి మండలానికి హైదరాబాద్ తరహాలో హైడ్రా తీసుకురావాలని బుడికే హుస్సేన్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తంచేసారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తహసీల్దార్ మంగా రాథోడ్‌కు వినతిపత్రం అందించామన్నారు. చెరువులను, కుంటలను, కాలువలను, పరిరక్షించాలని, మట్టంపల్లి తీగల చెరువు ఆక్రమణలు తొలగించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జానయ్య, ఇరిగెల వెంకటరెడ్డి ఉన్నారు.

సబ్‌కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కోదాడటౌన్

సూర్యాపేట జిల్లా కోదాడ సబ్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది శిలివేరు వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. కోదాడ బార్ అసోసియేషన్‌లో గత మూడు దశాబ్దాలుగా సిలివేరు వెంకటేశ్వర్లు న్యాయవాద వృత్తిని కొనసాగిస్తున్నారు. ఆయన గతంలో కోదాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా, ఎస్‌బీఐ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా పనిచేశారు. వెంకటేశ్వర్లు ఏపీపీగా ఎంపికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. కాగా కోర్టులో ఏపీపీగా విధుల్లో చేరుతున్న వెంకటేశ్వర్లును స్నేహితులు, పలువురు న్యాయవాదులు, పురప్రముఖులు అభినందించారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ దక్షిణ తెలంగాణ కో-ఆర్డినేటర్‌గా మధు

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ దక్షిణ తెలంగాణ కో-ఆర్డినేటర్‌గా మండలంలోని బండమీది చందుపట్ల గ్రామానికి చెందిన అనంతుల మధు ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని మధు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ అనారోగ్యాలకు గురవుతున్న ఉద్యమకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ కారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 250 గజాల ఇంటి స్థలం, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం అంశం ప్రకటించి అమలు చేయడం లేదని విమర్శించారు. తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

'అన్నదానం మహాదానం'



నవతెలంగాణ-సూర్యాపేట

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మహాదానమని, దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల నాగరాజు అన్నారు. నాయకులు, అన్నదానం దాత కోల నాగరాజు అరుణ దంతపతుల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక 25 వార్డులోని చంద్రన్న కుంట, ముత్యాలమ్మ బజార్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద నిర్వహించిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై చలసాని రాజీవ్, మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, దుర్గామాత నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు మోర నరేష్,నజీమ్,రామకృష్ణ, రాహుల్, నాగరాజు,ఇ సాయి, కే సాయి, ఎస్ సాయి, కె, అరవింద్,శ్రీకాంత్, తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు

నవతెలంగాణ-సూర్యాపేట

పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్లకు ప్రకటించాల్సిన నాలుగు విడతల కరువు భత్యమును వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్. సోమయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ సిఫారసులను త్వరితగతిన వచ్చేలా చేయాలని తదనుగుణంగా రాష్ట్రంలో విద్యా పాలసీని అమలు చేసి బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, సమానమైన విద్యను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. దసరా సెలవుల అనంతరం పాఠశాలలు తెరిచేలోపు పాఠశాలల్లో స్కావెంజలను నియమించాలని సూచించారు. నూతన పిఆర్సిలో కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తించేలా సిఫారసు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని పేర్కొన్నారు.



ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్ ,రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే .యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనివాసరెడ్డి, కే .అరుణ భారతి ,జిల్లా కోశాధికారి జి .వెంకటయ్య ,జిల్లా కార్యదర్శులు ఆర్ దామోదర్ ,ఎం నాగేశ్వరరావు, వి రమేష్, బి ఆడం, సిహెచ్ రమేష్ ,డి .లాలు ,కే బాల సైదిరెడ్డి, కే పాండు రంగా చారి, కే జ్యోతి, ఎం.రవీందర్ ,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్ సాంబయ్య, సభ్యులు టిఏ జనార్ధన్ రావు, ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి



- తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి ఆధ్వర్యంలో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నియోజకవర్గ కేంద్రమైన తుంగతుర్తిలోనే ఏర్పాటు చేయాలంటూ తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుపై కళ్లకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తుంగతుర్తికి మంజూరైన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను తిరుమలగిరి తగిలించారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక అదే విధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను తిరుమలగిరి మండలం తొండ గ్రామం తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ స్పందించి ఈనెల 11న తొండ తిరుమలగిరిలో జరగనున్న శంకుస్థాపన కార్యక్రమాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తా రోకోలతో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి సభ్యులు తడకమళ్ళ రవికుమార్, గోపగాని శ్రీను, బొంకూరి మధు, బొంకూరి మల్లేష్, బొజ్జ సాయి కిరణ్, కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్న, ఉప్పుల నాగమల్లు, తడకమళ్ళ మల్లికార్జున్, చింతకుంట్ల సురేష్, పోతరాజు భాను ప్రకాష్, తడకమళ్ళ మధు, బొంకురి సాయికుమార్, బొంకూరి శ్రీకాంత్, బత్తుల సతీష్, తడకమళ్ళ ప్రవీణ్, కొండగడుపుల శ్రీను, కడియం గోపి, బొంకూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేసిన మహనీయులు కాన్సీరాం

నవతెలంగాణ-తుంగతుర్తి



బహుజన రాజ్యాధికారం కోసం అహర్నిశలు కృషిచేసిన పితామహులు కాన్సీరాం అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొండగడుపుల నవీన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కాన్సీరాం వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించి మాట్లాడారు. భారత దేశంలో అనాదిగా జరిగిన సాంఘిక అసమానతలు, అంటరానితనం, కులపీడన అణచివేత, పేదరికంతో ప్రజలు హింసించబడుతున్న సందర్భంలో బానిస సంకెళ్ళ విముక్తి నుండి అక్షరాస్యత వైపు నడిపిన మహాత్మ జ్యోతిరావు పూలే, చత్రపతి సాహు మహారాజ్, డా బిఆర్ అంబేద్కర్, నారాయణగురు, పెరియార్ లాంటి ఉద్యమకారులు చేసినటువంటి ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని, మహాత్ముల బాటలో నడిచి భారతదేశన్ని మరో చారిత్రాత్మక మలుపు తిప్పిన గొప్ప నాయకుడు కాన్షిరాం అని అన్నారు. ఏ వర్గం అయితే తమ అస్తిత్వం కోసం పోరాటానికి సిద్ధపడుతుందో ఆ వర్గం పాలకులుగా మారుతారు లేదంటే పాలితులుగా మిగిలిపోతారు, కనీసం వారి ఇళ్లలో ఉన్న అక్క, చెల్లి, అమ్మలకు భద్రత కల్పించలేక పోతారు అంటూ వారి వాక్యాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొండగడుపుల ప్రశాంత్, కాలనీ ఉపాధ్యాయులు మల్లెపాక రవీందర్,ఉపాధ్యాయులు మిట్టగడుపుల రవి,కత్తుల నరేష్,తడకమల్ల వెంకన్న, బొంకూరి శ్రీను,బొజ్జ సాయికిరణ్, కొండగడుపుల శ్రీకాంత్, మరికంటి అశోక్, తడకమళ్ళ మహేష్,వెంకటేష్,సాయి తేజ,కౌశిక్,సాత్విక్,శరత్,మరియు కమిటీ సభ్యులు ఉన్నారు.

కమ్యూనిస్టుల త్యాగం మరువలేనిది



- డీవైఎఫ్ఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి మందుల విప్లవ్ కుమార్

నవతెలంగాణ-నేరేడుచర్ల

కమ్యూనిస్టులు త్యాగం మరువలేనిదని డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి మందుల విప్లవ్ కుమార్ అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి డీవైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు ఎడ్ల సైదులు అంతిమయాత్రలో పాల్గొని మాట్లాడుతూ.. ఎడ్ల సైదులు నిరుపేద దళిత కుటుంబములో జన్మించి, తను నమ్మిన సిద్ధాంతం కొరకు నీతి నిజాయితీగా పని చేశాడని అన్నారు. సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శిగా నేరేడుచర్ల గ్రామ పంచాయతీ వార్డు నెంబర్‌గా పనిచేసి ప్రజా సమస్యలపై పోరాటం చేశారని, ఆయన భౌతికంగా మన ముందు లేకున్నా ఆయన నేత్రాలు ఈ లోకాన్ని చూస్తాయని, నేత్రదానం కూడా చేశారన్నారు. ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకుపోవాలని అన్నారు. అంతిమయాత్రలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు ఆ పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ పాలకీడు మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జే నరసింహారావు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు సీపీఐ(ఎం) నాయకులు నీలా రామ్మూర్తి , డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, రాష్ట్ర నాయకులు ఆనంద్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, పట్టణ నాయకులు ఎస్కే ఆఫీస్, కుంకు తిరుపతయ్య, ఆనిగంటి మేనయ్య, సీపీఐ నాయకులు చిలకరాజు శ్రీను, మాల మహానాడు రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి రవి షర్పు శ్రీను బుల్లెపల్లి శ్రీను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | అక్టోబర్ 10, 2024 | www.navatelangana.com

చౌటుప్పల్‌లో చేగువేరా వర్ధంతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రం లక్కారంలో బుధవారం జనసేన మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి ప్రపంచ విప్లవ వీరుడు చేగువేరా వర్ధంతిని సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మర్ల శ్రీశైలం,అంతటి లోకేశ్,పబ్బు కృష్ణ,కొండూరి రాజు,రేగులగడ్డ అద్విత,అర్నవ్ తదితర సైనికులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలంలో పేర్కొన్న భూ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా తన వంతుగా కృషి చేస్తానని ఆలేరు తహసీల్దార్ నమిలే అంజిరెడ్డి అన్నారు.ఆలేరు తహసీల్దార్‌గా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని మాట్లాడారు. పెండింగ్‌లో పీడీసీ, భూ సమస్యలు సంబంధించినవి ఉన్నాయని, తహసీల్దార్ ఆన్‌లైన్ లాగిన్‌లో ఉన్నాయని, త్వరగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. ఇతర భూ సమస్యలు ఉన్నప్పుడు, పరిష్కరించడానికి క్లిష్టమవుతుందన్నారు. భూ సమస్యల సంబంధించి రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సి ఉందని,భూ సమస్యను వివిధ కోణాల్లో చూడాల్సి ఉంటుందన్నారు. కొన్ని రైతులు అవగాహనతో, అధికారుల వద్ద పరిష్కరించుకుంటారని, మరికొన్ని పరిష్కారం కానీ కోర్టు వరకు వెళ్లేవి ఉంటాయని,తమ పరిధిలో ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు.చట్టపరిధిలో భూ సమస్యల పరిష్కారం చేయబడుతుందని పేర్కొన్నారు.

నేడు సద్దుల బతుకమ్మకు ప్రత్యేక ఏర్పాట్లు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ సంస్కృతికి ప్రతికైనా సద్దుల బతుకమ్మకు యాదాద్రి భువనగిరి జిల్లా ముస్తాబయింది. భువనగిరి పెద్దచెరువు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లావ్యాప్తంగా మున్సిపల్.గ్రామపంచాయతీలలో ఉన్న కూడళ్ల వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఎంగిలిపువ్వు బతుకమ్మ గా మొదలైన ఈ పండుగ సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ఈ బతుకమ్మలను చెరువు, కుంటలు, బావులలో నిమజ్జనం చేస్తారు.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.....



బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ...అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, ఉంటాయి.సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల, పెత్తందారీతనంలో నలిగిపోతున్న తెలంగాణ



(ఫైల్)ఫొటో

గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" పాటల వెనుక ఉండే మర్మం ఇదే. నాటి తెలంగాణ సాయుధ విప్లవ రైతాంగ పోరాటంలో నాటి దొరలు భూస్వాములు, రజాకార్లు పెట్టిన బాధలను వివరించడంతోపాటు వాటిని తప్పించుకోవడానికి పాటల ద్వారా ఒకరికి నుండి ఒకరికి చేరవేసేవారు.ఎన్నో చారిత్రక పాటలు పాడుతారు. వదినే మరదళ్ల సరసాలు, అత్తా కోడళ్ళ బాధలు, వివాహ బాంధవ్య పాటలు ఉంటాయి. మహిళలు యువతులు విద్యార్థులు బతుకమ్మ చుట్టూ వలయాకారంలో తిరుగుతూ నాలుగు రకాల చప్పట్లు కొడుతూ పాడే ఈపాటలు లయబందంగా చాలా వినసొంపుగా ఉంటాయి. ప్రస్తుతం సౌండ్ బాక్స్, డీజే ల వరకు వచ్చింది . తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' పాటల వెనుక ఉండే మర్మం ఇదే.

పెరిగిన పువ్వుల ధరలు.....

బతుకమ్మ పండుగ అంటేనే రంగురంగుల పూలతో తయారు చేసే బతుకమ్మలపండుగ. రియల్ ఎస్టేట్ వ్యాపార పుణ్యమా నాటి తంగేడుపూలు, ముత్యాల పూలు, గునుగుపూలు, రోకలి బండ పూలు తక్కువయ్యాయి. సజ్జలతో తయారు చేసే మలాయిముద్దలు తయారుచేస్తారు.సజ్జలు పంట యాదాద్రి జిల్లాలో రెండు మూడు మండలాలకే అది నామమాత్రమే పరిమితమయ్యాయి. 20 ఏండ్ల కింద భువనగిరి వ్యవసాయ మార్కెట్‌లో సద్దలు,జొన్నలు, కందులు ఇతర ఆరుతడి పంటల (అపరాలతో) కళకళలాడాయి. దీంతో సద్దల రేటు పెరిగిపోయాయి.బంతిపూలు కిలో రూ.100 గునుగు పువ్వులు, ముత్యాల పువ్వులు, తంగేడు పూలు, పట్టు కుచ్చుల పూలు, ఎనిమిది కట్టలకు రూ. 100 దొరుకుతున్నాయి. పూల ధరలు పెరగడంతో కాగితంతో తయారుచేసిన బతుకమ్మలను జిల్లాలో పలుచోట్ల అమ్ముతున్నారు. వర్షాకాలం ముగింపు సమయం కావడం ఇటీవల వర్షాలు కురవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో చెరువులు కుంటలు జల లతో కళకళలాడుతున్నాయి.



ఆలేరులో...

ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటారని ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనను అడ్డుకుంటారని ఆలేరు పట్టణంలో బుధవారం స్థానిక పోలీసులు బీఆర్ఎస్ పట్టణ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఆపార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచిపోయి ప్రజల తరపున పోరాడే బీఆర్ఎస్ సభ్యులను అక్రమంగా అరెస్టు చేయిస్తుండడం సరికాదన్నారు.కాంగ్రెస్ కాలయాపన చేసుడే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని చెప్పారు. ముందస్తు అరెస్టు చేసినవారిలో ఆలేరు మున్సిపల్ మూడో వార్డు కౌన్సిలర్ బేతి రాములు,ఆలేరు బీ ఆర్ ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శులు పత్తి వెంకటేష్,పశికంటి శ్రీనివాస్,దయ్యాల సంపత్,మైనారిటీ నాయకులు ఎండీ ఫయాజ్, నవీన్,టింకు ఉన్నారు.

రామన్నపేట: రామన్నపేట మండలం నుండి కొడంగల్ పాదయాత్రకు వెళ్తున్న బీఆర్ఎస్ మండల నాయకులను, కార్యకర్తలను స్థానిక పోలీసులు అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై వదిలిపెట్టారు.ఈ సందర్భంగా నాయకులు అక్రమ అరెస్టులు సరికాదని నినాదాలు చేశారు. అరెస్టయిన వారిలో నాయకులు బద్దుల రమేష్, దోమలపల్లి సతీష్, బత్తుల వెంకటేష్, బొడ్డుపల్లి రాజు, ఆమేర్, గర్దాస్ విక్రమ్, ఆవుల శ్రీధర్, తదితరులు ఉన్నారు.



తులం బంగారం ఇవ్వాలని ఎమ్మెల్యేను అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులు

● అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కాంగ్రెస్ ఎన్నికల హామీలో భాగంగా కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు స్టేజిపై బైఠాయించి, ఎమ్మెల్యేని అడ్డుకొని, నిరసన వ్యక్తం చేశారు. భువనగిరి పట్టణంలోని రావి భద్రారెడ్డి ఫంక్షన్‌హాల్ వద్ద బుధవారం కల్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులనులబ్దిదారులకు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అందజేస్తుండగా ఆయన్ను బీఆర్ఎస్ నాయకులు అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో బాగా తులం బంగారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్టేజిపై బైఠాయించారు.ఎమ్మెల్యేకు అడు కోవడంతో పోలీసులు వారిని అరెస్టు చేసి భువనగిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఏనబోయిన అంజనేయులు, మహిళా నాయకురాలు పద్మ, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

వేతనాల్లేవు..పండుగ చేసుకునేదెలా

● సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పోచంపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు.అనంతరం మండల పంచాయతీ అధికారికి కార్మికుల సమస్యల వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి మండలవ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నుండి 6 నెలల వరకు వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఇంకా రెండు రోజుల్లో దసరా పండుగ వస్తుండడంతో కార్మికుల్లో పెండింగ్ వేతనాలు రాక చేతిలో డబ్బులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.దసరా పండుగ సమయం దగ్గరికి వచ్చింది చేతిలో రూపాయి కూడా లేకుండా పండుగ ఎలా చేసేదని కార్మికులు ఆవేదనంగా ఉన్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి గ్రామ



పంచాయతీ కార్మికులకు పండుగ లోపు వేతనాలను చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాబు శ్రీను, స్వామి, శంకర్ ,జయమ్మ, శారద,కిష్టయ్య, దుర్గయ,మనీల,పద్మ అమృత,సురేష్, కార్మికులు పాల్గొన్నారు.



వరిధాన్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం రైతుల పండించిన వారి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ అన్నారు.రాష్ట్రంలోని రైతులు పండించిన అన్ని రకాల పంటలకు ప్రభుత్వం బోనస్ చెల్లించాలని కోరారు. మంగళవారం రాత్రి మండలంలోని శ్రీనివాస పురంలో ఆ పార్టీ గ్రామశాఖ సమావేశం చౌడబోయిన యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం రైతులు పండించిన అన్నిరకాల ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పారని , నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. పత్తి పంటకు క్వింటాల్‌కు రూ.7వేల కనీస మద్దతు ధర ఉండగా ,దళారులు తమ ఇష్టారాజ్యంగా తక్కువ ధరకే రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. దళారుల దోపిడీని అధికారులు అరికట్టాలని అధికారులను కోరారు. ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసే ప్రక్రియ చేపట్టాలని సూచించారు. మహాసభలో గ్రామ కమిటీ ఎన్నిక గ్రామ శాఖ మహాసభలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పారుపల్లి సత్తయ్య,సహాయ కార్యదర్శిగా చౌడబోయిన సుధాకర్‌ను మహాసభ ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ మహాసభ సమావేశంలో సభ్యులు చౌడబోయిన యాదగిరి, సత్తయ్య, సుధాకర్, చంద్రయ్య, మహేందర్, దండు ఐలయ్య, పోచయ్య, సురేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శిగా రాచకొండ రాములమ్మ

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూర్ టౌన్ 2 వ మహాసభలో సీపీఐ(ఎం0 మోత్కూర్ టౌన్ కార్యదర్శిగా రాచకొండ రాములమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కల్లూరి మల్లేశం బుధవారం తెలిపారు.నూతనంగా ఎన్నిక రాములమ్మ మాట్లాడుతూ పట్టణ పరిధిలో మహిళలను సమీకరించి మహిళా సంఘం ఏర్పాటు చేసి, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలపై, ఉపాధిహామీ పని అమలు చేయాలని, కాషావాడలో, రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కోసం పోరాడ్తామన్నారు.పట్టణ సమస్యలపై అధ్యయనం చేసి, ప్రతి వార్డులో, పార్టీ విస్తరణ కోసం పనిచేస్తానని తెలిపారు.

గుండెపోటుతో హెడ్‌కానిస్టేబుల్ మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద హైవే పెట్రోలింగ్ విధులు నిర్వహి స్తున్న తిప్పర్తి మండల పోలీస్‌స్టేషన్‌కు చెందిన హెడ్‌కాని స్టేబుల్ పుట్ట యాదగిరి(59) గుండె పోటుతో బుధవారం మృతి చెందారు. మృత దేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వాస్పత్రికి తరలించినట్టు చౌటుప్పల్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు. నల్గొండ జిల్లా తిప్పర్తి పోలీస్‌స్టేషన్ చెందిన పుట్ట యాదగిరి చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద పెట్రోలింగ్ డ్యూటీ నిర్వహిస్తు న్నాడు. పుట్ట యాదగిరి గుండెపోటుతో మరణించడంతో పోలీస్ డిపార్ట్మెంట్‌లో విషాద ఛాయలు అలుము కున్నాయి.



కనకయ్యకు ఘననివాళులు

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలపరిధిలోని చిర్రగూడూరు బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీరాముల కనకయ్య బుధవారం మృతి చెందారు.కాగా ఆయన మృతదేహాన్ని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో చిర్రగూడూరు తాజా మాజీ సర్పంచ్ ఖమ్మంపాటి పరమేశ్, మాజీ ఎంపీటీసీ కన్నెబోయిన ఎలెందర్‌యాదవ్, పోగుల నర్సిరెడ్డి, భాస్కర్ రెడ్డి, చిర్రగూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాములనర్సింహ,బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చేగువేరా పోరాట స్ఫూర్తితో..

విద్యార్థి, యువజనులు ప్రజల పక్షాన నిలబడి పోరాడాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

చేగువేరా పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువజనులు ప్రజల తరపున నిలబడి దోపిడీ పాలకులు అనుసరిస్తున్న సామ్రాజ్యవాద, బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన పాలనను ఎండగడుతూ పోరు సాగిపోవాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్ కోరారు. పీడీఎస్‌యూ అర్థ శతాబ్దోత్సవం సందర్భంగా అక్టోబర్ 18 న ఆలేరు పట్టణంలో బుధవారం చేగువేరా 57వ వర్ధంతి, పీ డీ ఎస్ యు అర్థశ తాబ్దోత్సవాల సందర్భంగా ఆలేరు, హైదారాబాద్‌లలో జరిగే సభల విజయవంతం కోసం సన్నాహక సమావేశం వైఎస్సార్ గార్డెన్ షాదీఖానాలో నిర్వహించారు.ఈ సందర్భంగా జనార్ధన్, సహదేవ్‌లు



మాట్లాడుతూ స్వేచ్ఛ,నిజమైన స్వాతంత్ర్యం,సమానత్వ సమాజం కోసం ప్రగతిశీల విద్యార్థి, యువకులు రాజీలేని పోరాట ఎర్ర బావుటాలై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లానాయకులు ఆర్.ఉదయ్, మామిడాల ప్రవీణ్,ఐఎఫ్‌టీయూజిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు, పద్మ సుదర్శన్, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి బేజాడికుమార్,ప్రజా సంఘాల నాయకులు ఇక్కిరిశ్రీనివాస్,శికిలం కుమారస్వామి,ఇక్కిరికుమార్, మామిడాల సతీష్,చిరబోయిన బాల కృష్ణ,ఆకులకృష్ణ,పంజాల మురళి,ఏనుగులఉదయ్, శికిలంవెంకటేష్, ఇరుగదిండ్ల వెంకటేష్,ఏనుగుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కాన్షీరామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ మహారాజ్ అన్నారు. బుధవారం ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాన్షీరామ్ 18వ



వర్ధంతిని స్థానిక జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారినవర్గాలను అధికార ంలోకి తీసుకు రావడానికి కాన్షిరామ్ తన జీవితకాలం పోరాడారన్నారు. అనంతరం నవంబర్ 3న జరిగే ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు లింగస్వామి, శ్రీకాంత్, మండల నాయకులు అశోక్, రవి, నరేందర్, నవీన్ లు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ సిబ్బందికి నూతనవస్త్రాలు బహూకరణ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామంలో ఈడం స్వరూప స్మారక సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఈడెం శ్రీనివాస్- రాధా దంపతులు విజయదశమి పండుగను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి నూతనవస్త్రాలను బహూకరించారు.ఈ సందర్భంగా ఎంపీఓ రహుఫ్అలీ మాట్లాడుతూ ఈడెం శ్రీనివాస్ తన యొక్క సేవా సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆర్.మోహన్, మాజీ సర్పంచ్ తాళ్లపల్లిసత్తిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రవ్వ అనసూర్య, గంజి రంగయ్య, అంకం పాండు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుని మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

తెలంగాణ ఉద్యమ నాయకులు, గౌస్‌కొండ మాజీ సర్పంచ్ కానుగు పోచయ్య బుధవారం మృతి చెందారు.కాగా పోచయ్య మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పోచయ్య సేవలు మరువలేన్నారు.పజలకు అందుబాటులో ఉండి సేవ చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, కోట మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ కందాడి భూపాల్‌రెడ్డి, సర్పంచ్ పకీరు లావణ్య దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వాకిటి బాల్‌రెడ్డి,గొంగిడి వెంకట్ రెడ్డి, మర్రిబుచ్చిరెడ్డి, మునుకుంట్ల శ్రీనివాస్, గుర్రంబాల్‌రెడ్డి, పాండాల వెంకటేష్,కాసుల ప్రసాద్,వీరేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి మాత అలంకారంలో అమ్మవారి దర్శనం

నవతెలంగాణ-రాజపేట

దేవిశ్రీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం దుర్గామాత అమ్మవారు శ్రీ సరస్వతి మాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పిల్లలు విద్యార్థులు యువకులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.



దుర్గమ్మ తల్లికి ముక్కుపుడక అందజేసిన పర్నె శివారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజీగూడెం గ్రామంలో కనకదుర్గ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి తల్లికి ముక్కుపుడక కానుకను బుధవారం జనసేన పార్టీ మండల అధ్యక్షులు పర్నె రజితశివారెడ్డి దంపతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ కమిటీ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, వాళ్ళందాసు సతీష్,రఘు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాల బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎన్.శోభారాణి, జిల్లా హార్టికల్చర్ అధికారి సుభాషిణి, ఎంపీడీఓలు, జిల్లా పరిషత్, మండల పరిషత్ కార్యాలయ మహిళా సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.



రైతు రుణమాఫీపై నాన్చుడు ధోరణి తగదు

నవతెలంగాణ-రాజపేట



ఎన్నికలకు ముందు రూ.2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాట తప్పి నాన్చుడు ధోరణి వ్యవహరిస్తుందని రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన రైతు కల్లూరి మల్లారెడ్డి తెలిపారు.గాంధీభవన్ దగ్గర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖాముఖి కార్యక్ర మానికి వెళ్లి మంత్రితో తన ఆవేదనను వెలిబుచ్చే సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తాను పచ్చి కాంగ్రెస్ వాదినని, గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ బూత్ ఏజెంట్‌గా కూడా ఉన్నట్టు తెలిపారు. ఎన్నికలకు ముందు హామీ ప్రకారం రూ.2 లక్షల లోపు రుణమాఫీ కుటుంబంలో ఒకరికి మాత్రమే వర్తించడం సబబు కాదన్నారు.రాబోయే స్థానిక సంస్థలఎన్నికల్లో తనలాంటి బాధిత రైతుల ప్రభావం ఉంటుందని హెచ్చరించారు. రాజపేట మండలం నుండి తాను ఒక్కన్ని బాధిత రైతుల తరపున ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చానని తెలిపారు.

రామేశ్వరంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో గల శివశక్తి షిరిడీసాయి అనుగ్రహ మహాపీఠంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి భక్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | అక్టోబర్ 10, 2024 | www.navatelangana.com

జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు అభిరామ్

నవతెలంగాణ-పెద్దవూర

సీబీఎస్సీ క్లస్టర్ జాతీయ స్థాయి బాస్కెట్ పోటీలకు మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇసురాజు వెంకట్ యాదవ్, సువర్ణ దంపతుల కుమారుడు ఇసురాజు అభిరాం ఎంపికయ్యారు. ఈనెల 2వ తేది నుంచి 6వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉయ్యూరులో నిర్వహించిన బాస్కెట్ బాల్ రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి పోటీల్లో అభీరాం ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ నెల 14వ తేదిన ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా అభిరామ్‌ను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ చక్కని ప్రతిభను కనబర్చాలని ఆకాక్షించారు.

బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలో పనిచేస్తున్న వివిధ శాఖల ప్రభుత్వ మహిళ ఉద్యోగులు బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మేరీ స్వర్ణ కుమారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఝాన్సీ, ప్రభుత్వ వైద్యురాలు ఇస్రాత్ ఉన్నిసా, ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయ లక్ష్మి, వసంత, పంచాయతీ కార్యదర్శులు సంధ్య, జి.మంజుల, గీత, స్వాతి, జె.మంజుల, బిరుదోజు యాదమ్మ, సంగెపు ధనలక్ష్మి, అంగన్వాడి టీచర్స్, ఆశా కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవంతీపురంలో సామూహిక అక్షరాభ్యసం

అవంతీపురంలో సామూహిక చిన్నారులచే అక్షరాభ్యాసాలు చేయిస్తున్న తల్లిదండ్రులు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం గ్రామంలో ఉన్న సరస్వతి దేవాలయంలో మూల నక్షత్రం సందర్భంగా బుధవారం 200 మంది పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ బాబు, బొప్పన రామకోటేశ్వరరావు, ఈఓ కాటూరి రామచంద్ర ప్రసాద్, జయశంకర్ రామ్మూర్తి, శ్రీనివాస్, గోవిందు రాజు, వెంకయ్య, నాగయ్య పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపుల కంపచెట్ల తొలగింపు

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని ముంపు గ్రామాలైన చర్లగూడెం, వెంకేపల్లి, మీదుగా కుదాబక్షుపల్లి గ్రామం వరకు ఉన్న రోడ్డు పూర్తిగా ఇరువైపులా కంపచెట్లతో మూసుకుపోయి వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. స్పందించిన నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్రావు బుధవారం జేసీబీ సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించడం జరిగింది. ఆయా గ్రామ ప్రజల కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, రవీందర్‌రావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన లబ్దిదారులకు బుధవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. గ్రామానికి చెందిన బొబ్బలి లక్ష్మమ్మకు 18,000 రూపాయల చెక్కును, పాకాల చిన్న పెద్దులుకు 17500 రూపాయల చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు కోనేటి యాదగిరి, సైదులు, పాలగోని స్వామి, పట్ల జనార్దన్, జన్నపాల శ్రీను ఉయ్యాల నరేష్, మర్రి రమేష్ దుబ్బ గోపాల్, మేడబోయిన శ్రీనివాస్, కురుపాటి లింగయ్య, వెంకన్న, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన దైద రవీందర్

నకిరేకల్: నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో ఏర్పాటుచేసిన కనకదుర్గ విగ్రహం వద్ద నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం చండీయాగం నిర్వహించారు. ఈ యాగంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సాధించిన యశ్వంత్ సాయి

చండూరు: మండలంలోని నెర్మట గ్రామానికి చెందిన నాగిళ్ళ యశ్వంత్ సాయి ఇటీవల రిలీజ్ చేసిన నీట్ ఫలితాలలో 307743 ర్యాంకు సాధించి కరీంనగర్ లోని ప్రతిమ కాలేజీ ఆఫ్ సైన్స్ లో సీట్ సాధించాడు. వైద్య రంగంలో భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు. ఎంబీబీఎస్ సీట్ సాదించినందుకు గాను గ్రామస్తులతోపాటు తన తండ్రి నాగిళ్ల శంకర్, బాణాల నర్సింహారెడ్డి, బుర్కల శ్రీనివాస్, జెర్రిపోతుల దనంజయ్య, నారపాక ఆంజనేయులు, నారపాక నవీన్‌లు అభినందించారు.

దసరా ఏర్పాట్ల కోసం అఖిలపక్ష సమావేశం


చిట్యాల: మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన దసరా పండుగ ఏర్పాట్ల గురించి అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ దసరా పండుగను శాంతియుత వాతావరణంలో పార్టీలకు ,కులాలకతీతంగా జరుపుకోవాలని కోరారు. గురువారం సద్దుల బతుకమ్మ ,శనివారం దసరా పండుగ జరుపుకోవాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, మాజీ జెడ్పీటీసీ శేపూరి యాదయ్య ,చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నాగేష్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, అవిశెట్టి శంకరయ్య నారబోయిన శ్రీనివాస్, పాటిమాధవరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మయ్య, ఆగు అశోక్ పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బెల్లం, సారా పట్టివేత

నూతనకల్ : ప్రభుత్వ నిషేధిత పదార్థమైన బెల్లం, సారా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై మహేంద్రనాథ్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బక్క హేమల తండా ఆవాస ప్రాంతమైన బద్దె తండాకు చెందిన నినావత్ నాగమ్మ అక్రమంగా నిల్వ ఉంచిన 20 కేజీల నల్ల బెల్లం 10 లీటర్ల నాటు సారాన్ని పట్టుకొని, ఆమెపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారి వెంట ఎక్సైజ్ అధికారులు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పిడుగు పడి 12 మేకలు మృతి

నేరేడుచర్ల : పిడుగు పడి 12 గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలో మూసీ ఒడ్డు తండాలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బానోత్ బాలు తన గొర్రెలను మేత కోసం ఊరి చివర్లో ప్రాంతానికి తీసుకెళ్ళాడు.



ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం మొదలైంది ఈక్రమంలో 12 గొర్రెల మందపై పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. గొర్రెలు విలువ సుమారుగా రూ.2 లక్షల వరకు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ ఆర్ఐ చిలక రాజు నర్సయ్య సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు.

వెండి త్రిశూలం బహూకరణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు మండలంలోని లింగాల కనకదుర్గ దేవాలయంలో ఆలయ చైర్మెన్ కేసిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద వేద పండితులు ఇరువంటి సత్యనారాయణశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామానికి చెందిన బొలిశెట్టి సతీష్-భవాని దంపతులు రూ.53 వేల విలువగల వెండి త్రిశూలం బుధవారం అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మెన్ నల్లపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి అరవింద్, సలహాదారులు శ్రీనివాస్, కోశాధికారి ఏసురాజు, దుర్గయ్య పాల్గొన్నారు.

కొలువుల పండుగకు...
జిల్లా నుండి తరలిన 300 మంది

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన డీఎస్సీలో నియామకమైన యువతీ, యువకులు నియమకాల పత్రాలు పొందేందుకు బుధవారం కొలువుల పండుగకు నల్గొండ ఎన్జి కాలేజీ నుండి 300 మంది బస్సుల్లో తరలివేశారు. ఎన్జీ కాలేజీ నుండి హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంకు ఆరు బస్సుల్లో బయలుదేరారు.



అధ్వానంగా పారిశుధ్య కార్మికుల జీవనం

- పారిశుధ్య కార్మికులతోనే గ్రామాలు సుందరం
- ఐదు నెలలుగా జీతాలు పెండింగ్‌లోనే
- అప్పుల పాలవుతున్న కార్మికులు
- మురికికూపంలో పనితో రోగాల మాయం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పారిశుధ్య కార్మికులు గ్రామాలలో వార్డులు శుభ్రం చేస్తూ మోరీలు శుభ్రం చేస్తూ గ్రామాన్ని సుందరగా తీర్చిదిద్దడంలో పారిశుధ్య కార్మికులు ఎనలేని కృషి చేస్తున్నప్పటికీ వారి మీద ప్రభుత్వాలు కక్షపూరితంగా వ్యవహరిస్తుంది. వంశంపారంపర్యంగా ఆ పనులే చేసుకుని బతికేలా సమాజం విరిగిసి వారినందులో బంధింప చేసి ఆ పని చేస్తురన్న కనీస సానుభూతి చూపే వారి కన్నా ఛీఛీ అంటూ ఈసడించుకుంటూ ముక్కు మూసుకొని పోయేవారు ఎక్కువ సామాజికంగా ఇటు పని పరంగాను వివక్షను ఎదుర్కొంటూ ఎవరూ చేయలేని పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర సర్కారీ ఇస్తున్న అక్షరాల రూపాయలు 8500 మాత్రమే. దానికి పెద్ద గొప్పలు చెప్పుకుంటున్నది ఆ జీతం అందుతుందా అంటే అది కూడా లేదు .ఐదునెలలకోసారి తీసుకునే పరిస్థితి కార్మికులు ఏ పంచాయతీ కార్మికుల్ని కదిలించిన ఒక్కొక్కరిది ఒక్కో గాథ .అయినా వారి తమ సమస్యలు చెప్పుకోవడానికి భయపడుతున్న పరిస్థితి మల్టీపర్పస్ బాండ్ పేపర్ రాయించుకోవడమే తాము చెప్పినట్లు ఉంటేనే పనిలో కొనసాగిస్తాం.. లేకుంటే తీసేస్తామని బెదిరింపు ధోరణి క్షేత్రస్థాయిలో ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది.దీంతో సర్పంచులకు భయపడి వారి వ్యవసాయ పనులు ఇంటి పనులు కూడా చేస్తున్నారు. ఎలక్ట్రీషియన్లు, వాటర్‌మెన్లు నిరంతరం వీధుల్లో ఉండాలి.వారి రక్షణ కోసం సర్కారీ ఏ ఒక్కటి చేయడం లేదు.ఉదయం 6 గంటల



నుంచి పనుల్లో ప్రారంభమై 10 గంటల వరకు మధ్యాహ్నంరెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా ఎవరు చేయలేని పని చేస్తున్న వారికి కనీసం ఈఎస్ఐ,పీఎఫ్ వంటి సౌకర్యాలు కూడా లేవు.రోగం వచ్చిన నొప్పి వచ్చిన సొంత పైసలు పెట్టుకొని చూపించుకోవాల్సిన కారోబార్, బిల్ కలెక్టర్ సైతం చాలా అవమాన భారంతో పనిచేస్తున్నారు. వారే బిల్లులు వసూళ్లు లైట్లు వేస్తున్నారు. కొన్ని చోట్ల అయితే మూలల్లో మట్టి కూడా తీస్తున్న పరిస్థితి ఉంది కొన్ని చోట్ల నాలుగైదు పనులు చెప్పి టార్గెట్లు పూర్తి చేయలేదని వేధిస్తున్న పరిస్థితి.గ్రామపంచాయతీ పనిచేస్తున్న సిబ్బంది అత్యధికులు దళితులు గిరిజనులు బలహీన వర్గాలకు చెందిన పేదలు పాలకులు మారినా వీరి బతుకులు మాత్రం మారడం లేదు. గ్రామ పంచాయతీ ఉద్యోగులు కార్మికులందర్ని ఫర్మినెంట్ చేసి కనీస వేతనం నిర్ణయించాలని సుదీర్ఘకాలం పోరాడి సాధించుకున్న చట్టాలను ప్రభుత్వాలు కాలరాస్తున్న పరిస్థితి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కోరుతున్నా కనీస వేతనం నెలకు రూ.26వేలు నిర్ణయించాలని, ఆలోపు మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి జీవో నెంబర్ 60 ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్, బిల్లు కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

అదనంగా ఉన్న కార్మికులకు వేతనాలు చెల్లించాలి
సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు-మంచాల మధు



శాస్త్రీయమైన విధానం 500 మంది జనాభాకు ఒక్క కార్మికుడు చొప్పున లెక్కించిన వేతనాన్ని రూ.8500 గా నిర్ణయించింది. అదనంగా ఉన్న కార్మికులకు ఎలాంటి వేతనాలు చెల్లించడం లేదు.ఒక కార్మికునికి ఇచ్చే వేతనాన్ని అక్కడ పనిచేసే కార్మికులందరూ పంచుకుంటున్నారు. ఫలితంగా రూపాయలు 3500 నుండి రూ.4500 మాత్రమే వేతనాలు పొందుతున్నారు.ఈ విధానం కొండనాలికకు మందు వేస్తే ఉన్న నాలిక ఓడినట్లు ఉంది.ఉద్యోగ భద్రత కల్పించే పర్మినెంట్ చేసి కనీస వేతనాలు పెంచాలని గ్రామపంచాయతీ సిబ్బంది ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నామమాత్రంగా వేతనాలు పెంచి గ్రామపంచాయతీ సిబ్బంది మెడకు ఉరితాడును బిగించారు.వివిధ కేటగిరులను రద్దుచేసి మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చారు.కలంపట్టిన కారోబార్, బిల్లు కలెక్టర్ల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారు..జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులకు రూపాయలు రూ.15600 కారోబార్ బిల్ కలెక్టర్లకు రూపాయలు 19500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22,750 చొప్పున వేతనాలు చెల్లించాలి.

డిసెంబర్‌లోగా రాజపేటకు సాగునీరివ్వకపోతే రైతు ఉద్యమం

నవతెలంగాణ-రాజపేట



గత ప్రభుత్వం ఎక్కువ శాతం పూర్తి చేసిన కాలేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 15 నుండి రాజపేట, ఆలేరు మండలాలకు డిసెంబర్‌లోగా సాగునీరు అంది వ్వకపోతే రైతు ఉద్యమం చేపడు తామని సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపా ధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం రాజాపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాములో రాజపేటకు కాల్వల ద్వారా నిరంధించేందుకు తట్టెడు మట్టి కూడా తీయలేదని, సమయాన్ని వృథా చేయకుండా సాగునీరు అందించాలన్నారు. జగదేవపూర్ నుండి మంజూరైన రాజపేట భూ సేకరణ పనులనుఉగత ప్రభుత్వం చేపట్టి రైతుల ఖాతాలో నిధులు జమ చేయడం జరిగిందన్నారు.కాల్వల తవ్వకం సగం పూర్తి చేయడం జరిగినదని, 10 కిలోమీటర్లు కాల్వలు తవ్వితే రాజపేట మండలం సస్యశ్యామలమవుతుందన్నారు. దీనికి సంబంధించినటువంటి పుట్టగూడెం కొండ్రెడ్డి చెరువు పాముకుంట, మల్లగూడెం, జాలసింగారం రైతులందరికీ భూ సేకరణ డబ్బులు వచ్చినట్లు వివరించారు. కాంట్రాక్టర్ సగం వరకు కాలువల తవ్వకాలు చేపట్టినట్లు, వెంటనే ప్రభుత్వం పనులు పూర్తి చేసి డిసెంబర్‌లోగా నీరివ్వాలని కోరారు. లేకపోతే రైతు ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కర్ల కరుణాకర్‌రెడ్డి, కవితా కరుణాకర్, మూడవ దేవి రాములు, ఠాకూర్, ధర్మేందర్‌సింగ్, జూకంటి మమతా బాలస్వామి, ఎంపీటీసీలఫోరం అధ్యక్షులు ఎడ్ల నరేష్‌రెడ్డి, రాపోలు కవిత, బూరుగు నర్సిరెడ్డి, రాపోలు రామచంద్రారెడ్డి నర్సాపురం మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి అనుగ్రహం ప్రజలందకి ఉండాలి

తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



దుర్గామాత అమ్మవారి అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. దుర్గాదేవి నవరాత్రోత్సవాలు పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని పలు వార్డులలో విగ్రహాల వద్ద జరిగిన పూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొని బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ బోళ్ల వెంకట్ రెడ్డి, 6వ వార్డ్ కౌన్సిలర్ లింగ నాయక్, కుంచం మధు, శీను, 36వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ షేక్ ఫారూఖ్ పాల్గొన్నారు.

నేడు సద్దుల బతుకమ్మ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో, మండలంలోని పలు గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు వదులుకొని తొమ్మిది రోజులపాటు నేడు సద్దుల బతుకమ్మతో సంపూర్ణం కానుంది. తొమ్మిది రోజులపాటు మహిళలు, భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను అందంగా ముస్తాబు చేసి, బతుకమ్మలను ఒకచోట పేర్చి ఆడుతూ పాడుతూ నిర్వహించారు. ఎంగిలిపూల బతుకమ్మ రోజు, పప్పు బెల్లం, రెండవ రోజు అటుకులు బతుకమ్మ, మూడవరోజు ముద్దపప్పు బతకమ్మ ముద్దపప్పు బెల్లం ,నాలుగో రోజు నాన్నబియ్యం బతుకమ్మ, ఐదవరోజు అట్లా బతుకమ్మ, ఆరవ రోజు అలిగిన బతుకమ్మఆట కూడా ఆడారు.ఏడవ రోజు, ఏరియాల బతుకమ్మ, ఎనిమిది వ రోజు వెన్న ముద్దల బతకమ్మ, నువ్వులు, వెన్న ,నెయ్యి, తో ప్రసాదం చేస్తారు 9వ రోజు సద్దుల బతుకమ్మ వ్యవహరిస్తారు ఈరోజు 9 రకాల నైవేద్యాలను నైవేద్యంగా ప్రసాదం సమర్పిస్తారు. తెలంగాణ చరిత్ర , భారత రామాయణ, ఇతిహాస గాధలు పలువురి ప్రముఖుల జీవన విధానం ఘటనలు ఉంటాయి. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం వివరిస్తూ, పరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత పరిశుభ్రతలను తెలియజేస్తూ, రైతుల, కార్మిక, కర్షకుల కష్టసుఖాలను తెలియజేస్తూ ఉయ్యాల జంపాల గీతాలను ఆలపించారు. పట్టణంలోని శ్రీ సంతోష్ మాత దేవాలయం, శ్రీ కనకదుర్గ ఆలయం, మహిళలు ఒకచోట సామూహికంగా చేరి, ఒకే రకమైన డ్రెస్ కోడ్ ఏర్పాటు చేసుకొని అలిగిన బతుకమ్మ మినహాయిస్తే, ఏడు రోజులపాటు బతుకమ్మల చుట్టు తిరుగుతూ ఆడి పాడారు. మండలంలోని మహిళలు సద్దుల బతుకమ్మ పండుగకు మహిళలు సిద్ధమవుతున్నారు. నైవేద్యంగా పులిహోర, స్వీట్లు, పప్పు, బెల్లం, చక్కెర ప్రసాదం పలువురికి పంచారు.



సద్దుల బతుకమ్మ కొరకు అమ్మకానికి రాశులుగా పోసిన వివిధ రకాల పూలు

మండలకేంద్రంలో బుధవారం సద్దుల బతుకమ్మ పండగ సంద ర్భంగా ఆలేరు మెయిన్ రోడ్డు, రైల్వే గేట్, బస్టాండ్ వద్ద అమ్మకందార్లు పూలను రాశులుగాపోశారు. వివిధ రకాల పూలు విక్రయించడంతో మార్కెట్ కళకళలాడింది.బుధవారం మధ్యాహ్నం నుండే మండలంలోని వివిధ గ్రామాల నుండి మహిళలు గంపలలో పట్టణమంతా తిరుగుతూ పూలు విక్రయించారు. గ్రామీణ నిరుపేద మహిళలు పురుషులు, పూలని సేకరించి ఆలేరు పట్టణంలో విక్రయిస్తారు. పూల అమ్మకందారులకు ఉపాధి లభిస్తుంది. గంగా ఎంగిలిపూలు బతకమ్మ పండగల సందర్భంగా దాదాపు వారం రోజులపాటు పూలు సేకరించి విక్రయిస్తారు. పూలు అమ్మే వరకు వాడిపోకుండా భద్రపరుస్తారు. తంగేడు ,గునుగు, చామంతి, బంతి, పట్టుకుచ్చు పువ్వులు, సన్న జాజిపూలు, కనకాంబరాలు,మందార పూలతో పాటు అడవిలో దొరికే పలురకాల పూలను సేకరించి బుధవారం విక్రయించారు. ఒక్కో కట్ట 50 రూపాయల నుండి 100 రూపాయలు పలికింది. కిలో పూలు 100 రూపాయల నుండి 150,200 వివిధ రకాల పూలు వాటి డిమాండ్లను బట్టి విక్రయించారు. పట్టణమంతా పూలషాపులు ఏర్పడడంతో కోలాహలంగా మారింది. పూలవనమైంది.



సీఎం రేవంత్‌రెడ్డి మాదిగల ద్రోహి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సీఎం రేవంత్ రెడ్డి మాదిగల ద్రోహి అని, ఎస్సీ వర్గీకరణ లేకుండా టీచర్ పోస్టులు భర్తీ చేయడం మాదిగలకు ద్రోహం చేయడమేనని ఎంఎస్పీ ఉమ్మడి నల్గొండ జిల్లా సమన్వయకర్త గోడపర్తి జానకి రామయ్య చౌదరి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండానే మాదిగలని మోసం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇది శ్రీశైలం మాదిగ అధ్యక్షతన బుధవారం స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ తీసి అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి 11062 టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా అమలు చేయడం మాదిగ జాతికి నమ్మిక ద్రోహం చేయడమే అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గాదే రమేష్ , మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఎంఈఎఫ్, విహెచ్‌పీఎస్ నాయకులు ఆడపు నాగార్జున, మేడి శంకర్, మచ్చ ఏడుకొండలు, కొమిరస్వామి, బోడ సునీల్, మామిడి సైదులు లంకపల్లి నగేష్, మడుపు శ్రీనివాస్, సంద్ర నాగరాజు, బొజ్జ చిన్న, ఏర్పుల వెంకటయ్య, కందుల మోహన్, దేవయ్య, కత్తుల సన్నీ పాల్గొన్నారు.

జవహర్ నవోదయలో ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్షకు దరఖాస్తులకు ఆహ్వానము

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చలకుర్తి క్యాంపు కార్యాలయంలో వున్న జవహర్ నవోదయ పాఠశాల లో 9వ, 11వ తరగతులలో 2024-25 ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ నాగభూషణం బుధవారం తెలిపారు.దరఖాస్తు చేయుటకు ఆఖరి తేదీ ఈ నెల30 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపిక పరీక్ష తేదీ ఫిబ్రవరి 08 వతేది 2025న ఉంటుందని తెలిపారు. 11వ తరగతి ప్రవేశపరీక్ష రాయడానికి జవహర్ నవోదయ విద్యాలయం పనిచేస్తున్న చోట, జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల నుండి విద్యా సంవత్సరం 2024-25 ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025 విద్యా సంవత్సరంలో అభ్యర్థి పదవ తరగతి చదువుతూ ఉండాలని తెలిపారు. ఎంపిక పరీక్ష నందు మెంటల్ ఎబిలిటీ, ఇంగ్లీషు, మ్యాథమెటిక్స్ మరియు సోషల్ సైన్స్ ఉంటాయని తెలిపారు. ప్రశ్నాపత్రం హిందీ, ఇంగ్లీష్ భాషలలో ఉంటుందని,గ్రామీణ ప్రాంతంలో ఉన్న పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అభ్యర్థి యొక్క అభ్యర్థిత్వం ఓపెన్ మరియు గ్రామీణ కోట కింద పరిగణింపబడుతుందనితెలిపారు. విద్యార్థి పట్టణ ప్రాంతంలో ఉన్న పాఠశాలలో పదవ తరగతి చదువు తున్నట్లయితే ఒక్కరోజు అయినా సరే అట్టి విద్యార్థి యొక్క అభ్యర్థిత్వం అర్బన్ కోటా కింద పరిగణింప బడుతుందని తెలిపారు. 9వ తరగతి ప్రవేశపరీక్ష రాయడానికి జవహర్ నవోదయ విద్యాలయ పనిచేస్తున్న విద్యార్థి ప్రవేశం కోరుకునే జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతూ ఉండి ఆ యొక్క జిల్లాలో మాత్రమే నివాసులైన ఉండాలని కోరారు.ఎంపిక పరీక్ష నందు హిందీ, ఇంగ్లీషు, మ్యాథమెటిక్స్ సైన్స్ ఉంటాయని తెలిపారు. ప్రశ్నాపత్రం హిందీ, ఇంగ్లీష్ భాషలలో ఉంటుందని, గ్రామీణ ప్రాంతంలో ఉన్న పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అభ్యర్థి యొక్క అభ్యర్థిత్వం ఓపెన్ గ్రామీణ కోట కింద పరిగణింపబ డుతుందని తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాలు సిబి ఎస్సి కి అనుబంధంగా ఉండి ఆరు నుండి 12వ తరగతి వరకు కో ఎడ్యుకేషన్, రెసిడెన్షియల్ పాఠశాలలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతులైన బాలబాలికలకు మంచి నాణ్యమైన ఆధునిక విద్య అందజేయబ డుతుందని కోరారు. బాల,బాలికలకు వేరువేరుగా హాస్టల్ వసతి ఉంటుందని యూనిఫారాలు టెక్స్ బుక్స్ స్టేషనరీ మొదలైన సదుపాయాలతో పాటు ఉచిత విద్య అందించబడు తుందని తెలిపారు. పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసం కోసం సహ పాఠ్యాంశ కార్యకలాపాలు, గేమ్స్ అండ్ స్పోర్ట్స్, ఎన్‌సీసీ, యోగా మొదలైన వాటిపై ప్రత్యేక దృష్టి సారించబడుతుందని, ప్రతి ఏటా జేఈఈ మెయిన్స్, నీట్ పరీక్షల నందు నవోదయ విద్యాలయ విద్యార్థులు ఎంపిక జరుగుతుందని తెలిపారు.

'అమ్మ దయతో సూర్యాపేట సమగ్రాభివృద్ధికి కృషి'

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



అమ్మ దయతో సూర్యాపేట సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. బుదవారం మండల పరిధిలోని తాళ్ళ ఖమ్మం పహాడ్ గ్రామంలో దుర్గా యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత విగ్రహం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. దుర్గా యూత్ ఆధ్వర్యంలో 13 ఏళ్లుగా భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు చేయడం అభినందనీయం అన్నారు. గ్రామ ఎంపీటీసీ ముదిరెడ్డి ఊర్మిళ సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జీడి బిక్షం, నాయకులు సంకరమద్ది రమణారెడ్డి, వాంకుడొతు నాగరాజు, చెన్ను శ్రీనివాస్ రెడ్డి, కమిటీ అధ్యక్షులు బెల్లంకొండ సైదులు, ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకన్న, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆకుల నరేష్, కోశాధికారి బెల్లంకొండ మహేష్, గౌరవ అధ్యక్షులు నర్సింగ్ సతీష్, వెంకన్న పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలోకి మండల నాయకులకు చోటు

నవతెలంగాణ-త్రిపురారం

పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీకి మండలం నుండి పలువురు నాయకులు ఎంపికయ్యారు. బుదవారం హైద్రాబాద్‌లో జరిగిన 35వ రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా త్రిపురారం మండలంలోని పెద్దదేవులపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమావత్ రవినాయక్, త్రిపురారం ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ విష్ణుకుమార్, పాల్తితండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్నాల వెంకయ్య యాదవ్ లు అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నిక కాగా,ఉపాధ్యక్షులుగా త్రిపురారం ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రవి కుమార్, స్కూల్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి ఎంపిక కాగా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కంపాలపల్లి పాఠశాల ఉపాధ్యాయులు పరమేష్‌లు ఎన్నికయ్యారు.వీరి ఎన్నిక పట్ల మండల పీఆర్‌టీయూ అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సత్యనారాయణ, శ్రీనివాస చారి లు హర్షం వ్యక్తం చేశారు.

నిడమనూరు : పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గంలో మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు చోటు కల్పించారు. ఈ నెల 9న హైదరాబాద్ లోని శామీర్ పేట లో జరిగిన 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా మండల విద్యాశాఖ అధికారి లావూరి వెంకన్న (తుమ్మడం) ఎంఎస్ఆర్ గౌతమ్ (రాజన్న గూడెం) నామిరెడ్డి వెంకట్ రెడ్డి (ఎర్రగూడెం) రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు గా డి. గౌతమ్ (నిడమనూరు) వెంకట్ (రాజన్న గూడెం) లను ఎన్నుకున్నారు. వీరిని రాష్ట్ర కమిటీలో ఎన్నికవడం పట్ల మండల అధ్యక్ష కార్యదర్శి పాంపాటి శ్రీనివాస్ మంత్రాల సురేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

జ్యోత్స్నకు నివాళులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఒకనాటి విద్యార్థి ఉద్యమ కార్యకర్త, నేటి తరుణీ తరంగాలు, సేఫ్ స్థాపనలో కీలక భూమిక వహించిన ఐలు ఆల్ ఇండియా గౌరవాధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ భార్య జ్యోత్స్నకు ఐలు జిల్లా కార్యదర్శి అనంతల శంకరయ్య విజయవాడలో నివాళులర్పించారు. మంగళవారం రాజస్థాన్‌లోని జోద్‌పూర్-జైపూర్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. దసరా సెలవుల నేపథ్యంలో న్యాయవాదుల బృందంతో కలసి జ్యోత్స్న, రాజేంద్రప్రసాద్ దంపతులు రాజస్థాన్ విహార యాత్రకు వెళ్లారు. జోద్ పూర్ నుంచి జైపూర్ బస్సులో వెళుతుండగా ఈ ప్రమాదం సంభవించినట్టు అయన పేర్కొన్నారు.

భువనగిరి యువకునికి ఏఈఈగా ఉద్యోగం



భువనగిరి : భువనగిరి పట్టణం హనుమాన్ వాడకు చెందిన బండ సాయివినీత్‌కు రాష్ట్ర నీటీ పారుదల శాఖలో ఏ ఈఈ ఉద్యోగం లభించింది. భువనగిరి పట్టణానికి చెందిన తన తండ్రి ప్రముఖ ఆర్టిస్ట్ బండకృష్ణ కోరిక మేరకు నిరంతరం శ్రమించి ఉద్యోగం సంపాదించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రము అందుకున్నారు.సాయివినీత్ ఏఈఈగా ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రులతో పాటు, స్థానికులు ఆనందం వ్యక్తపరిచారు.

నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అనూష

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలం మోదినిగూడెం గ్రామానికి చెందిన వలిశెట్టి యాదగిరి కుమార్తె వలిశెట్టి అనూష నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. వలిశెట్టి అనూష సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం తో పాటు గురుకుల టిజిటి, కేజీబీవీలో, ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో సెకండ్ గ్రేడ్ టీచర్‌గా ఉద్యోగం సాధించారు. నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అనూషకు పలువురు అభినందనలు తెలిపారు.

విధులు నిర్వర్తిస్తూ.. సేవలు అందిస్తూ ప్రభుత్వ ఉద్యోగం

నకిరేకల్‌కి చెందిన బ్రహ్మదేవర నరేష్ డీఎస్సీ 2024 ఫలితాల్లో సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్జీటీ) ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం ఉపాధి హామీ పథకంలో కేతేపల్లి మండలంలో టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ స్థాపించి గత 6 ఏండ్లుగా నిరుపేద కుటుంబాలకు, అనాథ ఆశ్రమాలకు సహాయం అందించటం, రక్త దాతల్ని ప్రోత్సహించటం, వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ప్రతి నెల చిన్నారులకు వైద్య సహాయం అందించటం చేస్తున్నాడు. కరోనా క్లిష్ట సమయంలో ఎన్నో సేవలు అందించి అందరికి ఆప్తుడు అయ్యాడు. గతంలో ఉపాధ్యాయ కొలువుని తృటిలో కోల్పోయిన నరేష్ ఈ సారి అంతే పట్టుదలతో చదివి విజయం సాధించాడు. పాఠశాల విద్యా శివరంజని స్కూల్‌లో, ఇంటర్మీడియట్ కాకతీయ జూనియర్ కళాశాలలో, డిగ్రీ అరుణోదయ కళాశాలల్లో, డిఎడ్ నల్లగొండ డైట్ కళాశాలలో పూర్తి చేసారు. ఇలాగే మరిన్ని సేవలు అందిస్తూ జూనియర్ లెక్చరర్ ప్రిపేర్ అవుతానని తెలిపారు.

పండుగను ప్రశాంతంగా జరుకోవాలి: ఎస్ఐ

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలో ఈ నెల 11న నిర్వహించే బండ్ల పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం గ్రామంలోని కనకదుర్గా దేవాలయాన్ని తహసీల్దారు వలిగొండ ఆంజనేయులుతో కలిసి పరిశీలించారు. గురువారం రాత్రి ప్రభ బండ్ల ప్రదర్శన ఊరేగింపు ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి ఘర్షణలకు తావు లేకుండా కులాలకు మతాలకు అతీతంగా జాతరను నిర్వహించుకో వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్,ఆలయ కమిటీ చై ర్మన్ దేవరం వెంకటరెడ్డి, కార్యద ర్శిఎలకా ప్రతాపరెడ్డి,ఎలక నాగి రెడ్డి, దేవరం శ్రీనివాసరెడ్డి.సిరి కొండ అంతయ్య, బొబ్బిలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

గునిగంటి నరసింహ మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

గునిగంటి నరసింహా మృతి చెందడం చాలా బాధాకరమని మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం,మాజీ సర్పంచ్ గౌని గీతా జంగయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన గునుగంటి నరసింహ మృతదేహాన్ని వారు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కుర్మేటి బజారు మాల్ మార్కెట్ డైరక్టర్ గౌని జంగయ్య కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య గీతకార్మిక అధ్యక్షులు గౌని రవి గౌడసంఘం మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్య మరియు గ్రామస్తులు యాచారం యాదయ్య అనంతుల మల్లేష్ అలవాల జంగయ్య చిక్కొండ జంగయ్య ఏకరి వెంకటయ్య అలవాల రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

విమాన గోపురానికి బంగారం తాపడం పనులు ప్రారంభం

- **వచ్చే బ్రహ్మోత్సవాలకు పనులు పూర్తి**

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం విమానగోపురం బంగారు తాపడం పనులు ప్రారంభమయ్యాయి.భక్తుల విరాళాల ద్వారా వచ్చిన నిధులను వాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 100 ద్వారా అనుమతిచ్చారు .దీనికి సంబంధించి ఇప్పటికే రాగి రేకుల పని పూర్తయ్యింది. వీటిని విమాన గోపురానికి అమర్చి చూడటం జరిగింది. బంగారం తాపడం పనిని మీ స్మార్ట్ క్రియేషన్స్ చెన్నై వారికి కాంట్రాక్ట్ ఇచ్చారు. గతంలో దేవాలయానికి సంబంధించి ధ్వజస్తంభం గర్భలాయ ద్వారం పనులు చేశారు. బంగారు తాపడం పనికి మొత్తం 60 కిలోల బంగారం అవసరమవుతుంది.10 కిలోలు 500 గ్రాములు బంగారం దాత ల ద్వారా వచ్చింది దీంతోపాటు రూ.21 కోట్ల ద్వారా సుమారు 26 కిలోల బంగారం కొనుగోలు చేశారు.దేవస్థానం సంబంధించి 13 కిలోల గోల్డ్ బాండ్స్ వాడుతున్నారు. దేవస్థానం వద్ద రెండు కిలోల బంగారం, 776 కిలో వెండికి సమానంగా వచ్చే బంగారంను కూడా ఈ తాపడం పనికి వాడడం జరుగుతుంది.బుధవారం మంచి ముహూర్తం ఉన్నందున రాగిరేకులను చెన్నైకి ట్రాన్స్‌పోర్టు చేసే పనిని చేపట్టారు.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఈ కార్యక్రమానికి విచ్చేసి ప్రత్యేకంగా పూజలు చేశారు. వచ్చే మార్చి ఒకటి నుండి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు ఉన్నందున ఈ మొత్తం బంగారం తాపడం పనిని ఫిబ్రవరి 2025 కల్లా పూర్తి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సంకల్పించినట్లు ఈఓ ఏ.భాస్కర్‌రావు తెలిపారు .కాంట్రాక్ట్‌కు సంబంధించి పదివేల చదరపు అడుగులు పని ఉన్నందున చదరపు అడుగు రూ.3900 చొప్పున మొత్తం పనికి రూ.3.90కోట్ల ఖర్చు అవుతుందని,ఈఖర్చును దేవస్థానం నుండి చేస్తున్నట్లు వివరించారు.

గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం



- **యువజన నాయకులు వల్లంల సంతోష్ యాదవ్**

నవతెలంగాణ-మర్రిగూడ

గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త,యువజన నాయకులు వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు.బుధవారం గ్రామంలోని 25 ప్రధాన కూడళ్ళ,దేవాలయాల ఆవరణలో 50 సిమెంట్ బెంచీలను ఆయన తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించిన సందర్భంగా మాట్లాడారు.గ్రామంలో సేవా కార్యక్రమాలు,యువతను వివిధ రంగాలలో ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నానన్నారు.గ్రామస్తుల సూచన మేరకు గ్రామస్తులు కూర్చునేందుకు సౌకర్యవంతంగా ఉంటుందని బెంచీల ఏర్పాటు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.బెంచీలను ఏర్పాటు చేయడం వల్ల నలుగురు ఒకచోట చేరి గ్రామానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ పురోగతికి సంబంధించిన అంశాలను చర్చించుకునేందుకు వీలవుతుందని అన్నారు.మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు గ్రామస్తులు,యువత సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ దంటు జగదీశ్వర్, మాజీ ప్రజా ప్రతినిధులు,సింగల్ విండో డైరెక్టర్లు,మాజీ వార్డు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

చేనేత మిత్ర త్రిఫ్ట్ పొదుపు నిధులు విడుదల

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



చేనేత కార్మికులు చేసుకున్న చేనేత మిత్ర త్రిఫ్ట్ పొదుపు నిధులు ప్రభుత్వం విడుదల చేసిందని బ్యాంకులలో చేనేత కార్మికులు వ్యక్తిగత రుణాలు తీసుకున్న వడ్డీ రుణాలు పట్టుకోకుండా ఇవ్వాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు బుధవారం.చేనేత మిత్ర త్రిఫ్ట్ ఫండ్ స్కీమ్ సంబంధించిన చేనేత కార్మికులు బ్యాంకులలో పొదుపు చేసుకున్న అమౌంటు కలిపి మొత్తం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం విడుదల చేసిన 27 కోట్లా 77 లక్షలా 68,800 రూపాయలను చెక్కులను పోచంపల్లి కెనరా బ్యాంకు,ఎస్‌బీఐబ్యాంకు, ఏపీజీవీబీబ్యాంకు చెక్కులను పంపిణీ చేశారు.పోచంపల్లిలోని చేనేత కార్మికులందరూ గతంలో వివిధ బ్యాంక్ వ్యక్తిగత రుణాలు తీసుకున్నప్పటికీ ఏ రుణాలు గాని, ఏ వడ్డీ కానీ పట్టుకోకుండా చేనేత పొదుపు అమౌంట్ పూర్తిగా ఇవ్వాలని రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామన్ బ్యాంకులకు.ఆదేశాలిచ్చారు.కావున చేనేత కార్మికులు ఎవరు కూడా ఆందోళనకు గురికావొద్దని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మెన్ తడక రమేశ్, చేనేత టైం డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు ,చేనేత ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు రాపోలు శ్రీనివాస్, కార్మిక సంఘం ఉపాధ్యక్షులు భారత భూషణ్ ,సహాయ కార్యదర్శి బిట్ల గణేష్, పొట్టబత్తిని వేణు, మంగళపల్లి రాజా, రమేశ్ పాల్గొన్నారు.

ఆడపిల్లను పుట్టనిద్దాం.. ఎదగనిద్దాం

- **ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు**

నవతెలంగాణ-చివ్వెంల



ఆడపిల్లను పుట్టనిద్దాం.. పెరగనిద్దాం.. ఎదగనిద్దాం అనే నినాదంతో బుధవారం సూర్యాపేట పరిధిలోని కుడకుడలో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి మాట్లాడుతూ.. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు వయసుతో సంబంధం లేకుండా లైంగిక దాడులు, అత్యాచారాలకు పాల్పడుతున్న మృగాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆడపిల్లల విషయంలో జోక్యం చేసుకోవాలంటే భయపడే విధంగా శిక్షలు ఉండాలన్నారు. అప్పుడే దేశంలోనేరాలు, ఘోరాలు అదుపులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు పిండిగ నాగమణి, కోట సృజన, కొప్పుల రజిత, ఆవు దొడ్డి భాగ్యమ్మ, ఎల్గూరి లక్ష్మి, ఎల్లమ్మ కవిత పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్లపై సీఎం మాటతప్పడం అన్యాయం

- **ఎంఎస్‌పీ ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ నాయకులు కందుకూరి సోమన్న**



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఎస్సీ రిజర్వేషన్లపై సీఎం రేవంత్‌రెడ్డి మాటతప్పడం అన్యాయమని ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ నాయకులు కందుకూరి సోమన్న, జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం ఖమ్మం ఎక్స్ రోడ్డు కలెక్టర్ కార్యాలయం, వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తీర్పు వచ్చిన రోజు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇది న్యాయమైనా తీర్పు అని ఈరాష్టంలోనే ముందు అమలు చేస్తానని నమ్మించి, ప్రస్తుతం అన్ని ఉద్యోగ నియామకాలు ఏ ఆర్డినెన్స్ లేకుండా నియమాకాలు చేస్తున్నాడని ఆరోపించారు. దీని వల్ల మాదిగ మాదిగ ఉపకులాలకు నష్టం జరుగుతుందనీ వెంటనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తదనంతరం అడిషనల్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ మాదిగ, జాతీయ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు గడ్డం ఖాసిం, యర్రవీరాస్వామి మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు చింత జాన్ విల్సన్, తదితరులు పాల్గొన్నారు.

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

- **సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్**

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ప్రపంచ విప్లవ పోరు కెరటం చేగువేరా పోరాట స్ఫూర్తితో సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం చేగువేరా వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్‌లో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ, పిడిఎస్‌యూ, పిఓడబ్ల్యు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రజలకు ఎలాంటి న్యాయం జరగట్లేదని, పాలక ప్రభుత్వాలు మొత్తం వాటి స్వార్థం కోసం పేదలని మోసం చేస్తూ అవినీతి దోపిడీని పెంచిపోషిస్తున్నాయని అన్నారు. ప్రపంచంలో అమెరికా సామ్రాజ్యవాదాన్ని,మన దేశంలో బీజేపీ మతోన్మాద ఫాసిజాన్ని చేగువేరా స్ఫూర్తితో పోరాడాలని, దేశం,రాష్ట్రంలో, జిల్లాలో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య,పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, మోహన్, శంకర్, విజయ్ రెడ్డి, గౌరమ్మ ఎల్లమ్మ,పద్మ, ఉపేందర్, ప్రసాద్, సైదులు పాల్గొన్నారు.

'అన్నదానం మహాదానం'

నవతెలంగాణ-పెన్‌పహాడ్



అన్నదానం మహాదానమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు, ఎస్ఐ పెరిక రవీందర్ అన్నారు. మండల పరిధిలోని దుపహాడ్ రామాలయం వద్ద దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అమ్మవారి ప్రాంగణంలో సరస్వతి దేవి రూపంలో ఉన్న అమ్మవారికి వద్ద వారిరువురూ ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ వారు నిర్వహించిన.. కుంకుమ పూజ కార్యక్రమం చండీ యాగంలో పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆర్తీ కేశవులు, మాజీ జెడ్పిటిసి పిన్నని కోటేశ్వరరావు, దొంగరి సైదులు, బొలిశెట్టి సైదులు ,బిట్టు వీరయ్య, దొంగరి సోమేశ్వరరావు, పిన్నని సైదులు, మల్లెపల్లి వీరభద్రం, చింతమల్ల నవీన్, శ్రీను, గోపగాని సందీప్, కనకయ్య, శ్యాంశన్, సతీష్ పాల్గొన్నారు.



పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా శివయ్య

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని పెదనేమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శివయ్య పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నిక పట్ల ఆ సంఘ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సంఘ బలోపేతం కోసం అనునిత్యం కృషి చేస్తున్న వారికి గుర్తింపు లభించింది అని అన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఆ సంఘ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, తుంగతుర్తి
ఓ.యస్.నెం.103 ఆఫ్ 2024

బిట్వీన్:
1.శీలం పద్మ భర్త: లేట్ శ్రీను, వయస్సు: 37 సం॥లు, వృత్తి: గృహిణి,
2.శీలం సాయి కుమార్, తండ్రి: లేట్ శ్రీను, వయస్సు: 16 సం॥లు, వృత్తి: స్టూడెంట్
3.శీలం యామిని, తండ్రి: లేట్ శ్రీను, వయస్సు 14 సం॥లు, వృత్తి: స్టూడెంట్
4.శీలం శివ కుమార్, తండ్రి: లేట్. శ్రీను, వయస్సు: 12 సం॥లు, వృత్తి: స్టూడెంట్
అందరి నివాసము: ఇంటి నెం. 2-66, నాగారం గ్రామం మరియు, మండలం, సూర్యాపేట జిల్లా.
....పిటీషనర్స్/వాదులు
మరియు
1.శీలం మల్లేశ్వరి, భర్త: లేట్ వెంకన్న, వయస్సు: 40 సం॥లు, వృత్తి: కూలీ నాగారం గ్రామం మరియు, మండలం, సూర్యాపేట జిల్లా.
2. ఎవరికి సంభందించినదైతే వారికి
...డిపెండెట్స్/ప్రతివాదులు

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా, నా క్లయింట్స్ అయిన 1. శీలం పద్మ భర్త: లేట్ శ్రీను, వయస్సు: 37 సం॥లు, వృత్తి: గృహిణి, 2. శీలం సాయి కుమార్, తండ్రి: లేట్ శ్రీను, వయస్సు: 16 సం॥లు, వృత్తి: స్టూడెంట్ 3. శీలం యామిని, తండ్రి: లేట్ శ్రీను, వయస్సు: 14 సం॥లు, వృత్తి: స్టూడెంట్ 4. శీలం శివ కుమార్, తండ్రి: లేట్. శ్రీను, వయస్సు: 12 సం॥లు, వృత్తి: స్టూడెంట్ అందరి నివాసము: ఇంటి నెం.2-66, నాగారం గ్రామం మరియు, మండలం, సూర్యాపేట జిల్లా వారు 1 వారికి భర్త, 2 నుండి 4 వ వారలకు కన్నతండ్రి అయిన శ్రీ శీలం శ్రీను గారు తేది. 02-08-2023 రోజున మరణించినందున వారందరు సదరు మరణించిన శీలం శ్రీను గారి వారసులుగా డిక్లేర్ చేయమని పై వారసత్వ డిక్లరేషన్ దావా గౌరవ కోర్టు వారి ముందు ధాఖలు చేసియున్నారు కావున సదరు దావా విషయములో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్నచో మరణించిన శీలం శ్రీనుకు ఇంకా ఎవరైనా వారసులు ఉన్నచో వారు తేది. 30.10.2024 రోజున ఉదయం 10.30 ని॥లకు స్వయముగా లేదా వారి లాయర్ ద్వారా వచ్చి కోర్టు వారికి తమ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును లేని యెడల పై వారందరిని గౌరవ కోర్టు వారు ఏకగ్రీవముగా శీలం శ్రీను గారి వారసులుగా డిక్లరేషన్ చేయుదురు.

ఇట్లు
కారింగుల వెంకటేశ్వర్లు
పిటిషనర్స్ తరపు న్యాయవాది,
రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర,
శ్రీరామ్ నగర్, సూర్యాపేట
సెల్: 9949917527,9182794141.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు,తుంగతుర్తి
ఐ.ఏ.నెం.72 ఆఫ్ 2023
ఇన్
ఓ.యస్.నెం.19 ఆఫ్ 2023

బిట్వీన్:
ఘంట చల్లారెడ్డి తండ్రి: లేట్ లక్ష్మారెడ్డి, వయస్సు:68 సం॥లు, వృత్తి:రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్,నివాసం: ప్రగతినగర్ హెచ్/ఓ ఈటూర్ గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా.
....పిటిషనర్/వాది
మరియు
ఘంట సోమిరెడ్డి & ఇతరులు
ప్రపోజ్‌డ్ రెస్పాండెంట్ నెం.2: ఘంట స్వాతి తండ్రి: ఘంట సోమిరెడ్డి,వయస్సు:40 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం:ఇం.నెం. 1-1, ప్రగతినగర్ హెచ్/ఓ ఈటూర్ గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా.
...ప్రపోజ్‌డ్ రెస్పాండెంట్ నెం.2

ప్రకటన

పై వాది పై కోర్టులో మీపై దావా వేసియున్నారు. ఇట్టి దావాలో మీకు పలుమార్లు నోటీసులు పంపిననూ అందక తిరిగి వచ్చుచున్నవి. పై దావా మీ హాజరు కొరకు తేది:14.10.2024 నాటికి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆ రోజు ఉదయం 10.30 నిమిషాలకు కోర్టువారి ఎదుట మీరు గాని లేదా మీ తరపున వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలియచేసుకోగలరు. లేనిచో పై దావా మీకు వ్యతిరేకముగా తీర్పు చేయబడును.
(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
కారింగుల వెంకటేశ్వర్లు
వాది తరపు న్యాయవాది,
రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర,
శ్రీరామ్ నగర్, సూర్యాపేట
సెల్: 9949917527,9182794141.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు,తుంగతుర్తి
ఓ.యస్.నెం.175 ఆఫ్ 2021

మధ్యన:
గంట శిరీష్‌రెడ్డి తండ్రి: లేట్ సోమిరెడ్డి, వయస్సు:43 సం॥లు, వృత్తి: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మరియు వ్యవసాయం,నివాసం: ఈటూర్ గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా.
.... ప్లెయింటిఫ్/వాది
మరియు
గోగుల చంద్రమ్మ & ఇతరులు
డిపెండెంట్ నెం.2 : గుమ్మి గీత భర్త: రాజశేఖర్‌రెడ్డి,వయస్సు:41 సం॥లు, వృత్తి: ఉద్యోగిని, నివాసం:రాక్‌హిల్స్ కాలనీ, నల్లగొండ టౌన్ మరియు జిల్లా.
...డిపెండెంట్ నెం.2/ప్రతివాది నెం.2

ప్రకటన

పై వాది పై కోర్టులో మీపై దావా వేసియున్నారు. ఇట్టి దావాలో మీకు పలుమార్లు నోటీసులు పంపిననూ అందక తిరిగి వచ్చుచున్నవి. పై దావా మీ హాజరు కొరకు తేది:29.10.2024 నాటికి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆ రోజు ఉదయం 10.30 నిమిషాలకు కోర్టువారి ఎదుట మీరు గాని లేదా మీ తరపున వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలియచేసుకోగలరు. లేనిచో పై దావా మీకు వ్యతిరేకముగా తీర్పు చేయబడును.
(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
కారింగుల వెంకటేశ్వర్లు
వాది తరపు న్యాయవాది,
రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర,
శ్రీరామ్ నగర్, సూర్యాపేట
సెల్: 9949917527,9182794141.

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE AT: SANGAREDDY
IA NO. 1059 OF 2023
IN
OS NO 169 OF 2016

Between:
P.Naveen Reddy
.... Petitioner / Plaintiff
And
P. Manik Reddy
.... Respondents/ Defendants

To,
66.Smt. Vanguri Kavitha W/o Nagaraju, R/o. H.No. 2-98, Bathol Village, Ambedkar center, Chilkur Mandal, Nalgonda District.
......RESPONDENT

That the petitioner /plaintiff has filed the suit for Partition and Separate Possession and consequential relief of cancellation of sale deed against the respondents /defendants and also filed the above IA to implead all of you along with others as Defendant No 31 to 132 in OS NO.169 of 2016.

Please take notice that the case is posted for your appearance on 25-10-2024, At 10-30 A.M., either personally or through counsel, if you fail to attend before the Hon'ble Court the matter will be heard and decided against all of you by setting you Ex-parte.

//BY ORDER OF THE COURT//
JOSHI NARAYAN RAO,
ADVOCATE
Sangareddy

ప్రకటన

YRG-CARE లింక్ వర్కర్ స్కీంలో HIV/AIDS పై ఉమ్మడి నల్గొండ జిల్లాల్లోని గ్రామాలలో పనిచేయుటకు DRP(District Resource Person)Qly :MSW, Zonal Super visor (1) & లింకు వర్కర్లు (2) కావలెను. Qualification: Any Degree, క్లస్టర్ లింకువర్కర్:ఇంటర్, ఆండ్రాయిడ్ ఫోన్,కలిగి ఉండాలి లింకువర్కర్లు: నిడమనూరు,నార్కెట్ పల్లి మండల పరిధి వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
DRP Salary : 21000 +2000
Zonal Supervisor Salary:
10500 + ట్రావెల్ 2000
లింక్ వర్కర్ Salary:6050+ట్రావెల్ 2400
Pls send your resume
nalgondalws@yrgcare.org
లేదా వాట్స్ అప్ చేయగలరు.
సెల్:9502663495/9848764194
చివరితేది: 12.10.2024.

నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా, మా క్లైయింట్లు అయిన (1) శ్రీమతి శ్రీపతి రమాదేవి భర్త రాఘవరెడ్డి, నివాసం: అక్కాయిపల్లి (గ్రా.) మం. అమన్‌గల్లు, జిల్లా: రంగారెడ్డి (2) శ్రీమతి లట్టుపల్లి కరుణ భర్త శ్రీనివాసరెడ్డి, నివాసం: తెలుగుపల్లి (గ్రా.) మం. దేవరకొండ, జిల్లా: నల్లగొండ గారలు వారి అనువంశీక ఆస్థిలో వాటా నిమిత్తము గౌరవ సీనియర్ సివిల్ జడ్జ్, దేవరకొండ కోర్టులో ఒ.యస్. నెం. 90/2024 (Old ఒ.యస్. నెం. 182/2018) దాఖలు చేసి ఉన్నారు. ఇట్టి కేసులో ప్రతి వాది అయిన శ్రీ తిప్పర్తి నర్సింహ్మారెడ్డి గారు మరణించినందున వారి వారసులు అయిన శ్రీమతి తిప్పర్తి స్రవంతి భర్త కీ॥శే॥లు నర్సింహ్మా రెడ్డి (2) తిప్పరి సాయిచరణ్ @ సాయి తండ్రి కీ॥శే॥లు నర్సింహ్మా రెడ్డి మరియు తిప్పర్తి సాహితి @ బుజ్జి తండ్రి కీ॥శే॥లు నర్సింహ్మా రెడ్డి అందరి నివాసము : తెలుగుపల్లి (గ్రా.) మం. దేవరకొండ గారలను ప్రతివాదులుగా చేర్చుటకు ఆదేశించినారు. పై వారలకు కోర్టు ద్వారా సమన్లు ముట్టనందున కోర్టు వారి ఆదేశాలతో ఈ ప్రకటన, నోటీసులకు ప్రత్యామ్నాయముగా జారీ చేయనైనది. ఇట్టి కేసు మీ హాజరు నిమిత్తము తేది 25-10-2024 నాడు ఉ॥ గం. 10.30 ని॥లకు వాయిదా కలదు. కావున మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు ద్వారా కాని పై తేది నాడు హాజరు కాగలరు. లేని యెడల మీ పరోక్షములో పై కేసు తీర్మాణించబడును.
(కోర్టు వారి అనుమతితో)

ఇట్లు
నెమ్మికంటి గౌరీశంకర్
M.A.,L.L.M.
నెమ్మికంటి రమాశంకర్
M.A.,L.L.M.
అడ్వకేట్స్, దేవరకొండ
సెల్:9848896788,9440424404.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
O.S.No.354 OF 2021

Between:
Pannala Nagi Reddy and others
...Plaintiffs
AND
Vakiti Indra Reddy and others
...Defendants

To
4. Beemidi Jayamma, W/o. Ram Reddy, Age 58 years, Occ: Agriculture, R/o. Ambala Village, Mothkur Mandal, Yadadri-Bhongir District.
5. Jakka Janardhan Reddy, S/o. Ramalaxma Reddy, Age 57 years, Occ: Business,R/o. H.No.7-9-238/A, Navajeevan Nagar, Bala nagar, Hyderabad-500011.
6. Jakka Sathi Reddy, S/o. Ramalaxma Reddy, Age 56 years, Occ: Business, R/o.H.No.7-9-238/A, Navajeevan Nagar, Bala nagar, Hyderabad-500011.

NOTICE

That the above case is filed by the plaintiffs against the defendants for Cancelation of the Registered Sale Deed and also for Perpetual Injunction in respect of the Suit Schedule Property and said matter is posted on 28-10-2024 for your appearance. If you fail to appear on 28-10-2024 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
S.SREEKANTH
ADVOCATE: BHONGIR.

పాస్‌పోర్టు పోయినది

నేను అనగా సూకల తరుణ్ రెడ్డి తండ్రి : నర్సిరెడ్డి,వయస్సు:32, కులము:రెడ్డి, నివాసం : నేరేడుచర్ల మున్సిపాలిటి పరిధిలోని పాత నేరేడుచర్ల. నా యొక్క పాస్‌పోర్ట్ పాత నేరేడుచర్ల నా స్వగృహం నుండి నేరేడుచర్ల బస్‌స్టాప్ వద్దకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గమధ్యలో పోయినది. కావున నా యొక్క పాస్ పోర్ట్ దొరికినవారు సెల్: **6360669011,9550480971** నెంబర్‌కు తెలపగలరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS(O/O DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT: NALGONDA DISTRICT
A.A.C F.NO.MNL/NLG/336/2024

Between:
M/s.Bhanupuri chit funds (p) Limited, Suryapet Rep.by its Foremen/ Managing Director Bachu Srinivas.
...Disputant
A N D
Boddu Laxmi & Others
1.Boddu laxmi W/o. Nagaiah, Aged 43years, Occ: HouseWife, H.No:1-6-41/10/A5,NH-9,Near Gayathri Junior College, Suryapet, Suryapet District.
2.Boddu Saibaba S/o.Venkanna, Aged 34 years, Occ: Police Constable, Vill:Kuda Kuda, Mandal;Chivvemla, Suryapet District.
3.Repala Sharath Chandra, S/o. Pullaiah, Aged 47 years Occ: Agriculture Officer , R/o. H.No:1-4-82/1, Canara Bank Road,Suryapet, Suryapet District.
4.Barmavath Krishna Sandeep , S/o. Seetharam Singh, Aged 34 years Occ:Agriculture Officer,R/o.H.No.17-86/A, Narsary Road, Balaji Nagar, Kodad town Dist:Suryapet.
5.Raganaboina Mallikarjun, S/o.Biksham, Aged 45 years, Occ:Business. ,R/o. H.No:2-1-305, Muthyalamma Gudi Bazar, Suryapet, Suryapet dist.
6.Boddu Nagaiah, S/o.Sailu, aged 49 years, Occ:Business R/o. H.No:1-6-141/10/A5, NH-9,Near Gayathri Jr College, Suryapet, Suryapet Dist.
7.Dharavath Venkateshwaralu, S/o. Jaggu, Aged 33 years, Occ: Agriculture Officer, R/o. Vill:Mangapuram, Mandal Garidepally ,Dist:Suryapet.
8.Kondapally Sagar Reddy, S/o. Chandra Reddy, Aged 69 years, Occ: Business, R/o. H.No.1-7-120/11/4/2/1, Vidhya Nagar, Suryapet, Suryapet District.
9.Vajje Veeraiah Yadav, S/o. Laxmi Narasu, Aged 49 yeaars, Occ: Journalist, R/o. H.No.15-91,Vill: Ramanna Gudem, Mandal Jajireddy Gudem,Suryapet District.
...OPPONANTS

Whereas the above named disputant filed the dispute against all the opponents non payment of subscription Us.32 of chit fund act 1982 you are hereby required to appear before the Deputy Registrar of chits/Arbitrator at Nalgonda. In person or by pleader duly on 30-10-2024 at 11.00 A M., into showcase why the application should not be complied with that we may cause for to be done. Also take notice that in default of your appearance is made on the above mentioned date and time and no counter is filed the case will be disposed on its merits as exparty.

//BY order the Dy.Registrar of chits/Arbitrar Nalgonda Town and Dist.//

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS (O/O DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT: NALGONDA DISTRICT
A.A.C F. NO.MNL/NLG/341/2024

Between:
M/s.Bhanupuri chit funds (p) Limited, Suryapet Rep.by its Foremen /Managing Director Bachu Srinivas.
....Disputant
A N D
Merugu Chandra Shekar & Others
1.Merugu Chandra shekar S/o.Janaiah, aged 35 years, Occ: Business, R/o. Amanagal village, Vemulapally Mandal, Nalgonda District.
2.Dappu Soma Narsaih , S/o.Pullaiah, aged 48 years Occ:SGT , R/o.H.NO: 5-4,Manimadde, Mdl:Shaligouraram, Nalgonda District.
3.Durgam Narsaiah, S/o. Ramulu, aged 40 years, Occ:SGT, H.NO:2-58/2, SC Colony, Bopparam Village, Kethepally Mandal, Nalgonda dist.
4.Vallampatla Kotaiah, S/o. Lingaiah, aged 42 years,Occ:Warden,R/o. Amanagal village, Vemulapally Mandal, Nalgonda District .
5.Takkellapally Yadagiri, S/o. Venkataiah, aged 44 years,Occ: Business, Amanagal village, Vemulapally Mandal, Nalgonda District .
6.Perojipeter Murali Krishna, S/O Mallaiah, aged 37,Occ:Business, R/o. 5-75/2, B C Colony, NARKETPALLY Post and Mandal Nalgonda Dist
7. Merugu Srinivasulu, S/o.Janaiah, aged 48 years Occ:Business, R/o. Amanagal Village, Vemulapally Mandal Nalgonda Dist.
8.Bandari Suresh, S/O Nagaiah, aged 35 years, Occ:Business, H.NO:1-28 Patharlapahad village, Athmakur (s) Mandal, Suryapet District.
...OPPONANTS

Whereas the above named disputant filed the dispute against all the opponents non payment of subscription Us.32 of chit fund act 1982 you are hereby required to appear before the Deputy Registrar of chits/Arbitrator at Nalgonda. In person or by pleader duly on 30-10-2024 at 11.00 A M., into showcase why the application should not be complied with that we may cause for to be done. Also take notice that in default of your appearance is made on the above mentioned date and time and no counter is filed the case will be disposed on its merits as exparty.

//BY order the Dy.Registrar of chits/Arbitrar Nalgonda Town and Dist.//

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS (O/O DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT: NALGONDA DISTRICT
A.A.C F. NO.MNL/NLG/342/2024

Between:
M/s.Bhanupuri chit funds (p) Limited, Suryapet Rep.by its Foremen/ Managing Director Bachu Srinivas.
....Disputant
A N D
Bessu Buchimallu & Others
1.Beesu Buchimallu, S/o. Saidulu aged 50 years, Occ: Business R/o. Mukududevulapally village, Athmakur (s) Mandal, Suryapet Dist.
2.Manepally Ramesh, S/o.Narsaiah, aged 47 years, Occ: PG Teacher at T S Modal School, Pasnoor village, Nagaram Mandal R/o.H.No.1-1-536/1Nehru Nagar,Suryapet town and dist.
3.Beesu Ramesh, S/o. Mallaiah , aged 39 years Occ:TG Teacher at T S Modal School at Anajipuram village Penpahad Mandal, Suryapet Dist. R/o.H.No.1-100. Isthalapuram village, Athmakur(s) Mandal, Suryapet District.
4.Irugu UdayKiran, S/o.Venkateshwarlu, aged 28 years Occ:A E O at Pinampally, Nelakondapally mandal, khammam disdtSuryapet R/o. Mukududevulapally village, Athmakur(s) Mandal, Suryapet Dist.
...OPPONANTS

Whereas the above named disputant filed the dispute against all the opponents non payment of subscription Us.32 of chit fund act 1982 you are hereby required to appear before the Deputy Registrar of chits/Arbitrator at Nalgonda. In person or by pleader duly on 30-10-2024 at 11.00 A M., into showcase why the application should not be complied with that we may cause for to be done. Also take notice that in default of your appearance is made on the above mentioned date and time and no counter is filed the case will be disposed on its merits as exparty.

//BY order the Dy.Registrar of chits/Arbitrar Nalgonda Town and Dist.//

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS (O/O DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT: NALGONDA DISTRICT
A.A.C F. NO.MNL/NLG/343/2024

Between:
M/s.Bhanupuri chit funds (p) Limited, Suryapet Rep.by its Foremen/Managing Director Bachu Srinivas.
...Disputant
A N D
Merugu Srinivasulu & Others
1.Merugu Srinivasulu, S/o.Janaiah, aged 50 years Occ:Business R/o. Amanagallu village Vemulapally Mandal Nalgonda dist.
2.Vallampatla Poshaiah, S/o.Bixmaiah, aged 52 years Occ:VRO R/o. H.No.4-38, Amanagallu village, Vemulapalli Mandal, Nalgonda Dist.
3.Arupula Janaki Ramulu, S/o.Venkataiah, aged 38 years, Occ:Traffic conista ble,R/o.H.No.3-100,Amanagallu Village,Vemulapalli Mandal, Nalgonda dist
4.Md Azeez, S/o.Md Abbas , age 46 years Occ:Business R/o.H.No.1-8-76/9/A,Masid back side,Bhagath Singh Nagar,Khammam x Road Suryapet.
...OPPONANTS

Whereas the above named disputant filed the dispute against all the opponents non payment of subscription Us.32 of chit fund act 1982 you are hereby required to appear before the Deputy Registrar of chits/ Arbitrator at Nalgonda. In person or by pleader duly on 30-10-2024 at 11.00 A M., into showcase why the application should not be complied with that we may cause for to be done. Also take notice that in default of your appearance is made on the above mentioned date and time and no counter is filed the case will be disposed on its merits as exparty.

//BY order the Dy.Registrar of chits/Arbitrar Nalgonda Town and Dist.//